ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 07-08- 2026 సంపుటి: 17, సంచిక: 125, నిజామాబాద్, పేజీలు : 12, వెల : 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## 15 నుంచి కొత్త రేషన్ కార్డులు

### సంగారెడ్డిలో సీఎం చేతులమీదుగా ప్రారంభం

### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 6 (ప్రజాకలం) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డుల పంపిణీకి మూహుర్తం ఖరారైంది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరైన 1.05 కోట్ల లామినేటెడ్ రేషన్ కార్డులను ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిం ది. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏక కాలంలో కార్డుల పంపిణీ చేపట్టనున్నారు. ఈ మేరకు నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## రోడ్ల నిర్మాణంలో

# రాజీ లేదు

### హైదరాబాద్ భవిష్యత్ రోడ్ల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంది

### అధికారులు అలసత్వం వహించొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి

### ఇక రోడ్లన్నీ ఒకే సిస్టమ్‌లోకి

**టీడీఆర్‌లో ఎలాంటి అవకతవకలు ఉండొద్దు**

**రేడియల్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం వేగవంతం చేయాలి**

**హెచ్‌ఎండీఏ, హెచ్ఆర్‌డీసీఎల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు 6 (ప్రజాకలం) : ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డులు, నగరంలోని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, ఇతర రోడ్లు అన్ని ఒకే నెట్‌వర్క్ సిస్టమ్‌లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూసేకరణ, రుణాలు, రోడ్ల నిర్వహణతో అన్ని అంశాలు ఈ సిస్టంలోకి తీసుకురావాలన్నారు. గురువారం ఎంసీఆర్‌హెచ్ ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో హెచ్‌ఎండీఏ, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌డీసీఎల్) లిమిటెడ్ అధి కారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ సరిగా లేకపోవడంతో ఎక్కడిక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఔటర్ రింగ్ కాంట్రాక్టర్ కూడా నిర్లక్ష్యంగా ఉన్నాడని,



ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చెయ్యాలని సీఎం సూచించారు. టీడీఆర్‌పైన కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ చేయాలన్నారు. టీడీఆర్ ప్రక్రియను మొత్తం ఆన్‌లైన్‌లో చేయాలని, టీడీఆర్‌లో ఎలాం టి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా వ్యవస్థను రూపొందించాలన్నారు. రేడియల్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...



### పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే

# ప్రభుత్వ ధ్యేయం

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- 32 నెలల్లో రూ.21.61 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట.రూ.21 వేల కోట్ల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్
- ఏదులాపురం, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

పాలేరు ఆగష్టు 06(ప్రజా కలం న్యూస్ ) పేదల సంక్షేమంతో పాటు గ్రామాలు, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గుదిమల్లలో రూ.5 కోట్లతో ఖమ్మం రూరల్ మండలం ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి గుదిమల్ల వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు, 2 కోట్ల 10 లక్షలతో కామంచికల్ గ్రామం నుంచి కోయచలక వరకు నిర్మించనున్న బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత 32 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్లు 8, 10, 11, 12

తరువాయి 2వ పేజీలో...

# ఢిల్లీ గడీలు బద్దలవ్వాల!

## సామాజిక న్యాయం కోసం పోరాడదాం

**గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటానికి సిద్ధం -రాజకీయాల్లో సరికొత్త మార్పుకు తెస్తాం**

**బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల - పూలే దంపతులకు భారతరత్న డిమాండ్**

**ప్రొఫెసర్ జయశంకర్‌కు పద్మభూషణ్, -ట్యాంక్‌బండ్‌పై విగ్రహం పెట్టాలి**

**సరూర్‌నగర్ సభలో టీఆర్ఎస్ చీఫ్ కవిత**



పిడికిలి బిగించి, సమర శంఖారావం పూరించి.. యుద్దానికి సిద్దమైంది టీఆర్ఎస్ పార్టీ. సొంత లాభం లేదు.. సామాజిక న్యాయమే ముద్దు అంటూ యుద్దానికి సిద్దమైంది. రాష్ట్రంతో పాటు దేశ రాజకీయాల్లో సమగ్ర ప్రక్షాళన చేయాలని ఉవ్విళ్లూరుతోంది. ఆకలిదప్పులతో అల్లాడే ప్రజల, అణగారిన వర్గ జనాల న్యాయ పోరాటంగా టీఆర్ఎస్ అభివర్ణిస్తోంది. స్వాతంత్ర్య భారతంలో పేరుకే సామాజిక న్యాయం తప్ప.. పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, దాని సాధనకే పోరాడుతున్నామనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడే లక్ష్యంగా టీఆర్ఎస్ పోరాటం మొదలుపెట్టింది. గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేయడానికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నడుం బిగించారు. దీనికి సరూర్ నగర్‌లో జరిగిన వేదికగా మారింది. సభా వేదికపై నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపిన కవిత.. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురాబోతున్నామంటూ స్పష్టం చేశారు.

సిటీ బ్యూరో:ఆగష్టు 5: ప్రజాకలం ప్రతినిధి సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయంగా యుద్దానికి సిద్దం కావాలని కల్వకుంట్ల కవిత దిశా నిర్దేశం చేశారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం తెలంగాణ సామాజిక న్యాయ సంకల్ప సభ అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టేలా, సామాజిక న్యాయమే ప్రధాన అజెండాగా పోరాటానికి సిద్దం కావాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

# దిల్లీకి కప్పం!

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెడుతోందన్న కేటీఆర్

**నీళ్లు ఉన్నా కాళేశ్వరం, పాలమూరు పంపులు ఆన్ చేయడం లేదని విమర్శ**

**నిధులు రాష్ట్రానికి కాకుండా దిల్లీకే వెళ్తున్నాయని ఆరోపణ**

**జయశంకర్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగుతోందని వ్యాఖ్య**



హైదరాబాద్, ఆగస్టు 6 (ప్రజాకలం) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా దిల్లీ పార్టీల ఆధిపత్యం నుంచి రాష్ట్రానికి విముక్తి లభించలేదని, మళ్లీ సామంతుల్లా దిల్లీకి కప్పం కట్టే పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## జెన్‌జీపై విశ్వాసం

యువత ఆందోళనల్లో నిజాయితీ ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

ప్రజాస్వామ్యంలో నిరసనలకు పూర్తి హక్కు ఉందని వ్యాఖ్య

విద్యా వ్యవస్థపై వ్యక్తమవుతున్న ఆందోళనలు వాస్తవమేనని అభిప్రాయం

సోషల్ మీడియాను నిషేధించడం కాదు.. బాధ్యతాయుత వినియోగమే పరిష్కారమని సూచన

2

## మోదీ-నెతన్యాహు

# మంతనం



### పశ్చిమాసియా తాజా పరిస్థితులపై ఇరువురు నేతల కీలక చర్చ

- వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం
- ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు పరస్పర అంగీకారం
- యెమెన్‌లో హూతీల దాడిలో 30 మంది సైనికులు మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 06: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకు ంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధాని నరేంద్ర మోదీతో గురువారం ఫోన్‌లో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య వ్యూహా త్మక, భద్రతా, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) వెల్లడించింది. ఇరు దేశాల మధ్య గత కొన్నేళ్లుగా రక్షణ, సాంకేతికత, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆవిష్కరణలు, వాణిజ్యం వంటి అనేక రంగాల్లో కొనసాగుతున్న సహకారాన్ని సమీక్షించిన ఇద్దరు నేతలు, పరస్పర ప్రయోజ నాలకు అనుగుణంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, ఉగ్రవాద నిరోధక చర్యల విషయం లోనూ భారత్, ఇజ్రాయెల్ కలిసి పనిచేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు సమాచారం. ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న భద్రతా పరిస్థితులు, ప్రాంతీయ ఉద్రిక్తతలు, తాజా పరిణామాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచు కున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి, స్థిరత్వం నెలకొల్పేందుకు దౌత్యపరమైన చర్యలు కొనసాగాల్సిన అవసరాన్ని కూడా చర్చించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులు మరోసారి భారీ దాడులకు పాల్పడ్డారు. మారిబ్, హద్రామౌత్ ప్రాంతాల్లోని సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, రాకెట్లతో దాడులు జరిపినట్లు యెమెన్ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో కనీసం 30 మంది సైనికులు మృతి చెందగా, మరో 50 మందికి పైగా గాయపడ్డారు. హూతీల దాడులతో పశ్చిమాసియాలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత్-ఇజ్రాయెల్ అధినేతల తాజా చర్చ కూడా ఈ భద్రతా పరిస్థితుల నేపథ్యం లోనే ప్రాధాన్యం సంతరించుకుంది.

## కలం కౌంటర్




# పేదలకు 'సన్న' భరోసా!



**- దేశంలోనే ఉచిత సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మంత్రి పొంగులేటి**

**- ఈశ్వరమాదారంలో మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీని ప్రారంభించిన శ్రీనివాస రెడ్డి**

పాలేరు ఆగష్టు 06(ప్రజా కలం న్యూస్ ) రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల ఆహార భద్రతకు పెద్దపీట వేస్తూ నాణ్యమైన సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రతినెలా 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గురువారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామంలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి

తరువాయి 2వ పేజీలో...

## 15 నుంచి కొత్త రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి...

ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించా రు. రేషన్ కార్డుల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతుందని తెలిపారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షే మ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపి ణీ కేంద్రాల ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాల కల్పన, మీడియా ప్రచారం, ఫొటో, వీడియో గ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. సంక్షేమ పాలనలో ఈ కార్యక్రమం మరో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు.

## పేదలకు 'సన్న' భరోసా!

మొదటి పేజీ తరువాయి...

లబ్ధిదారులకు మూడు నెలల ఉచిత సన్న బియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు వినియోగించకుండా విక్రయించడం లేదా రీసైక్లింగ్ అక్రమాలకు గురికావడంతో ప్రభుత్వ ధనం తీవ్రంగా వృథా అయ్యేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం ఎంతో నాణ్యంగా ఉండటంతో లబ్ధిదారులే స్వయంగా వండుకుని తింటున్నారు. రేషన్ దుకాణాల్లో ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం రావడం శుభపరిణామమని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.
- మారిన పరిస్థితి సంతోషకరం : లబ్ధిదారులు గతంలో ఇచ్చే బియ్యాన్ని తినలేక బయట విక్రయించేవాళ్లమని, ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుండటంతో ఇంట్లోనే వినియోగిస్తున్నామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తమ కుటుంబాలకు ఎంతో లబ్ధి చేకూరుస్తోందని హర్షం ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్ వై. సైదిరెడ్డి, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణంలో
# రాజీ లేదు

మొదటి పేజీ తరువాయి...

కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు రేడియల్ రోడ్ 1ను డిసెంబర్ 9 లోగా పూర్తిచేయాలని,రేడియల్ రోడ్ల నిర్మాణంలో అడ్డంకులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.

**నాణ్యతలో రాజీలేదు..**

రోడ్ల నిర్మాణంలో రాజీలేదని, హైదరాబాద్ భవిష్యత్ రోడ్ల అభివృద్ధిపైనే ఆధారపడి ఉందని, అధికారులు అలసత్వం వహించొద్దని సీఎం పేర్కొన్నారు.
బద్వేల్ ఇంటర్‌చేంజ్ ట్రంపెట్ అత్యంత కీలకమన్నారు. ఎలేవేటెడ్ కారిడార్ల 111 పనులు వేగవంతం చేయాలని, బంజారాహిల్స్ నుంచి శిల్పా లేఅవుట్ రోడ్ పనులను త్వరగా మొదలుపెట్టాలని, భూ సేకరణ వేగవంతం చేయాలని సూచించారు.
రోడ్ల ప్లానింగ్, నిర్మాణంలో ట్రాఫిక్ విభాగాన్ని భాగస్వామ్యం చేయాలని, ల్యాండ్ పూలింగ్‌లో మధ్యవర్తుల జోక్యాన్ని సహించవద్దన్నారు. సమీక్షలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే
# ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...

పరిధిలో రూ. 21.61 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాలు, కొత్త మున్సిపాలిటీల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి, ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ, పేదలకు సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని, తమ ప్రభుత్వం కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల అందిస్తోందన్నారు. తొలి విడతలో 4.5 లక్షలు, రెండవ విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌కు మరో లక్ష కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. మూడవ, నాలుగవ విడతల్లో కూడా మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.
రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. రైతు భరోసా క్రింద ఎకరానికి రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్‌తో పాటు మద్దతు ధర కూడా అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి కొత్తగా వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కూడా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.
పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వమిదని, భవిష్యత్తులో కూడా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. ఈ గ్రామానికి మరో రెండు రహదారులను మంజూరు చేస్తామని, మరో రెండు మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపడతామని పేర్కొన్నారు. నిజంగా అర్హులైన పేదలే ఇందిరమ్మ ఇళ్లను పొందాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.
కామంచికల్ గ్రామం నుంచి కోయచిలక వరకు రూ. 2.10 కోట్ల వ్యయంతో 1.6 కిలోమీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గత 32 నెలల్లో కామంచికల్ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 5.66 కోట్ల నిధులను మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టిందని పేర్కొన్నారు.
జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఏదులాపురంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి పనిని నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కామంచికల్ కు గతంలో వచ్చినప్పుడు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు నేడు శంకుస్థాపన చేసిన పనులను కూడా నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.
ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ గత 25 సంవత్సరాల్లో జరగని రహదారి అభివృద్ధి పనులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో జరుగుతున్నాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 75 కోట్లు మంజూరు చేశారని, ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జెన్‌జీపై విశ్వాసం

## యువత ఆందోళనల్లో నిజాయితీ ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

ప్రజాస్వామ్యంలో నిరసనలకు పూర్తి హక్కు ఉందని వ్యాఖ్య

విద్యా వ్యవస్థపై వ్యక్తమవుతున్న ఆందోళనలు వాస్తవమేనని అభిప్రాయం

సోషల్ మీడియాను నిషేధించడం కాదు..

బాధ్యతాయుత వినియోగమే పరిష్కారమని సూచన



ముంబయి, ఆగస్టు 06:దేశవ్యాప్తంగా ఇటీవల చోటుచేసు కున్న జెన్‌జీ ఆందోళనలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. యువత వ్యక్తం చేస్తున్న ఆందోళనల్లో నిజాయితీ ఉందని, వారి ఉద్దేశాలను తాను పూర్తిగా విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. మెరుగైన వ్యవస్థ కోసం నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కేనని స్పష్టం చేశారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దేశ విద్యా వ్యవస్థపై యువత వ్యక్తం చేస్తున్న అసంతృప్తి, ఆందోళనలు కూడా వాస్తవ పరిస్థితుల నుంచే ఉద్భవిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలకు స్థానం ఉండాలని, చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఏకాభిప్రాయం సాధ్యమవుతుందని భాగవత్ అన్నారు. ఏ కారణంతోనైనా ప్రజల వాదనలను, అభ్యంతరాలను వినకుండా విస్మరిస్తే అది నిరసనలకు దారి తీసే అవకాశముంటుందని చెప్పారు. అందువల్ల సమస్యలను పరిష్కరించే తొలి అడుగు చర్చలేనని, చర్చలు ఫలించనప్పుడు మాత్రమే తదుపరి చర్యలపై ఆలోచించాలని సూచించారు. జెన్‌జీ తరానికి చెందిన యువతలో కనిపిస్తున్న అసంతృప్తిని తేలికగా తీసుకోవద్దని, వారి అభిప్రాయాలను గౌరవంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే ఉందని పేర్కొన్న భాగవత్.. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో వారు ప్రశ్నించడం, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం సహజమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు, చర్చలు, సంభాషణలు పరస్పర విశ్వాసాన్ని పెంపొందిస్తాయని, ప్రభుత్వాలు, సంస్థలు ప్రజల గొంతును వినేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంపైనా ఆయన స్పందించారు. సోషల్ మీడియా వల్ల కొన్ని దుష్ప్రభావాలు ఉన్నప్పటికీ, వాటిని అరికట్టేందుకు పూర్తిగా నిషేధించడం సరైన పరిష్కారం కాదన్నారు. సమాజంలో స్వీయ క్రమశిక్షణ, బాధ్యతాయుత వినియోగం పెరగడం అత్యంత అవసరమని చెప్పారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతి సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, దానిని ధ్రువీకరించుకున్న తర్వాతే విశ్వసించాలని యువతకు సూచించారు. నియమ నిబంధనలు అవసరమే అయినప్పటికీ, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే అవి ఆశించిన ఫలితాలను ఇస్తాయని మోహన్ భాగవత్ అభిప్రాయపడ్డారు.

# దిల్లీకి కప్పం!

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ఎన్నో త్యాగాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దిల్లీ నాయకత్వం కనుసన్నల్లో పనిచేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కంటే దిల్లీ ఆదేశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. రాష్ట్ర హక్కులు, వనరులను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో నీటి కొరత లేకపోయినా కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పంపులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కావాలనే ప్రారంభించడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులను రాజకీయ కారణాలతో పక్కనపెట్టడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులు దిల్లీకి పంపడం తప్ప ముఖ్యమంత్రి చేస్తున్నది మరేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయడం లేదని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పాలన అందించాల్సిన బాధ్యతను విస్మరించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## క్షుద్ర పూజల విషయంలో హరీశ్‌రావు
# వివరణ ఇవ్వాలి



హైదరాబాద్, ఆగస్టు 6:మాజీమంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షుద్ర పూజల విషయంలో ఆయన వివరణ ఇవ్వా లని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వెళ్లిన గుడులు క్షుద్ర పూజలకు ఫేమస్ అని చెప్పుకొచ్చారు. ఆయన ఎందుకు అక్కడ పూజలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ గౌడ్ మాట్లాడారు. తాను ఆయన ను కించపరచలేదని స్పష్టం చేశారు. లీగల్ నోటీసులకు తాము భయపడమని అన్నారు.

**హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదు..**

తాను హరీశ్‌రావు గురించి అబద్ధాలు చెప్పలేదని మహేశ్ గౌడ్ అన్నారు. ఏమైనా ఉంటే న్యాయస్థానంలో కొట్లాడుతామని చెప్పుకొచ్చారు. తాను హరీశ్‌రావుపై తప్పుడు ప్రచారం చేయలేదని తేల్చిచెప్పారు. ఆయన ఎందుకు ఆ గుడులకు వెళ్లారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి ఎవరు శనో, ఎవరు దరిద్రమో ప్రజలు ఎన్నికల్లో తేల్చారని తెలిపారు. తమకు మూఢనమ్మకాలు లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ త్యాగాల గురించి తెలుసుకోవాలని అన్నారు. తమపై విమర్శలు చేయడానికి ప్రతిపక్షాలు అవకాశం ఉందని చెప్పారు.

**నాకు, సీఎంకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు: మహేశ్ కుమార్ గౌడ్**

తనకు, సీఎం రేవంత్‌రెడ్డికి మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ కుమార్ గౌడ్ తేల్చిచెప్పారు. సీఎం, తాను రోజూ ఫోన్‌లో మాట్లాడుకుంటామని అన్నారు. నిన్న కూడా సీఎంతో ఫోన్‌లో మాట్లాడానని తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటీకి అన్ని చెప్పాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదన్నారు. తాము సీఎంని గౌరవిస్తామని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం వేర్వేరు కాదని.. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని తెలిపారు.

**అరవింద్, సంజయ్ చిన్నపిల్లలు..**

తన ఆడియోలు, వీడియోలు ఉన్నాయని ప్రచారం చేస్తున్నారని.. దమ్ముంటే అవి బయట పెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు.
సీఎంకు, తనకు మంచి సఖ్యత ఉందని తెలిపారు. దొంగ చాటున ఫిర్యాదులు చేసుకునే అవకాశం కాంగ్రెస్‌లో లేదని స్పష్టం చేశారు. ఏమున్నా తాము ముఖంపైనే మాట్లాడుకుంటామని అన్నారు.
బయట జరుగుతున్న విషయాలను కూడా తాము చర్చించుకుంటామని తెలిపారు. కో ఆర్డినేషన్ కమిటీలో కీలక అంశాలపై చర్చ జరిగిందని చెప్పారు.
బీజేపీ ఎంపీ అరవింద్ మాటలు నీటి మూటలని ఎద్దేవా చేశారు. తన ముందు అరవింద్, సంజయ్ చిన్నపిల్లల ని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.

# ఢిల్లీ గడీలు బద్దలవ్వాల!



మొదటి పేజీ తరువాయి...

గతంలో రాచరిక వ్యవస్థను, జమీందారీ గడీలను బద్దలు కొట్టిన గడ్డపై.. నేడు సామాజిక, సాంఘిక, కుల వివక్షపై సమరభేరి మోగించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. 1950 నుంచి దేశంలో రాజ్యాంగం అమలవుతున్నా.. నేటికి సామాజిక న్యాయం సంపూర్ణంగా అమలు కాలేదన్న కవిత.. ఈ లోపాన్ని సరిదిద్దేందుకే తెలంగాణ రక్షణ సేన సామాజిక న్యాయ పోరాటం చేయబోతోందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, రాబోయే 5 నెలల పాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోని ప్రజలకు సామాజిక తెలంగాణపై చైతన్యం కలిగించాలని, సంక్రాంతి వరకు ఢిల్లీ గడీలను బద్దలు కొట్టేలా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సామాజిక న్యాయంపై రొట్టెల కథ:**

దేశంలో వంద రొట్టెలు ఉంటే, అందులో 90 రొట్టెలను బలవంతులే అనుభవిస్తున్నారని, కేవలం పది రొట్టెల కోసమే అణగారిన వర్గాలు పోరాటం చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక న్యాయం అనేది కేవలం చట్టాల ద్వార సంపూర్ణం కాలేదని..మానవత్వం, ధర్మం ఆధారంగా అగ్రవర్ణ మిత్రులు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. గౌతమ బుద్ధుడు, సాహు మహారాజ్ చూపిన బాటలో నడుస్తూ, సమాజంలోని వనరులను అందరికీ సమానంగా పంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ముస్లిం, క్రైస్తవ, సిక్కు సోదరులు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, సమాజంలో దళితులు,బహుజను లకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీలకు రావాల్సిన బ్యాక్‌లాగ్ పోస్టులను, పదోన్నతులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డలను తరిమేసి అడవి సంపదను అదానీ, అంబానీలకు కట్టబెట్టడం వల్లనే దేశంలో వెనుకబాటుతనం పెరుగుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు.

**భారత రత్న ఇవ్వాలి.. విగ్రహం పెట్టాలి:**

సావిత్రీబాయి పూలే, మహాత్మా జ్యోతిబా పూలే దంపతులకు దేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్న ప్రకటించాలని, ప్రొఫెసర్ జయశంకర్‌కు పద్మభూషణ్ అవార్డు ఇవ్వాలని కోరారు. ట్యాంక్ బండ్ పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. భౌగోళిక తెలంగాణను సాధించుకున్న విధంగానే, సామాజిక తెలంగాణను సాధించుకునే వరకు విశ్రమించేది లేదని, ప్రతి ఒక్కరూ ఉద్యమ జెండాను ఎగరేసి ఈ ధర్మ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి సామాజిక తెలంగాణ సాధన ప్రతిజ్ఞ చేయించారు. పాలన అంటే తెలియని అట్టడుగు వర్గాల వారికి రాజకీయంగా న్యాయం చేసేవరకు తమ పోరాటం సాగుతుందన్నారు. అనగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు వెల్లడించారు.

## రాయదుర్గం భూముల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

ఢిల్లీ, ఆగస్టు 6: రాయదుర్గం భూముల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. టీజీఐఐసీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిసిందని తెలిపింది. ఈ క్రమంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించిన డ్రోన్ సర్వేపై సుప్రీంకోర్టు స్టే విధించింది. యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. తమ వాదనలు వినకుండానే సర్వే ఆదేశాలు ఇచ్చారని టీజీఐఐసీ వాదనలు వినిపించింది. అయితే, హైకోర్టులో ఇంప్లీడ్ అయ్యేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది.
ఆగస్టు 14వ తేదీ వరకు టీజీఐఐసీకి గడువు విధించింది. ఆ లోగా హైకోర్టులో సవరణ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. రాయదుర్గం సర్వే నంబర్ –83/2లోని 46 ఎకరాల భూమిని వేలం వేసే ప్రతిపాదన లేదని సుప్రీంకోర్టుకు టీజీఐఐసీ సీనియర్ న్యాయవాది తెలిపారు.



# 16వ వార్డు స్మశానవాటికలో మరమ్మత్తు పనులు ప్రారంభం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం) పట్టణంలోని 16వ వార్డు స్మశానవాటికలో మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు, కోరుట్ల యువజన కాంగ్రెస్



అధ్యక్షుడు పెంట ప్రణయ్ తేజ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌ను కలిసి స్మశానవాటికలో నెలకొన్న సమస్యలను వివరించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మున్సిపల్ అధికారులు బుధవారం నుంచే మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనులతో స్మశానవాటికలో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెంట ప్రణయ్ తేజ మాట్లాడుతూ, 16వ వార్డుకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, సంబంధిత ప్రభుత్వ అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్మశానవాటిక మరమ్మత్తు పనులు ప్రారంభం కావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు, పెంట ప్రణయ్ తేజలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా కలం) పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వంగళ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి తోగిటి అంజయ్య, మెట్‌పల్లి సీడీపీవో పద్మ, కౌన్సిలర్ లింగేశ్వర్ హాజరయ్యారు. వారిని స్వర్ణకార సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాధ సతీష్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్, నాయకులు ఇల్లేందుల కృష్ణమాచారి, బిజ్జారపు మురళి, ఇల్లేందుల శ్రీనివాస్, ఏలేశ్వరం నర్సయ్య, ఇల్లేందుల రమేష్, వంగళ మహేందర్, ఇల్లేందుల రాజుతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం) నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ మేడికోవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం మెట్‌పల్లి మాజీ సర్పంచ్, కార్యక్రమ నిర్వాహకుడు సాంబార్ ప్రభాకర్ మాట్లాడుతూ, పట్టణం, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు అన్నారపు నితిన్ (గుండె వ్యాధుల నిపుణుడు), డాక్టర్ అన్వేష్ ఎండ్ల (క్యాన్సర్ నిపుణుడు), డాక్టర్ శ్రేయాన్స్ (ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణుడు), డాక్టర్ నార్ల అచ్యుత్ (ఎం.డి., జనరల్ మెడిసిన్) సేవలు అందించనున్నట్లు తెలిపారు. శిబిరంలో జనరల్ ఫిజీషియన్ సంప్రదింపు, గుండె, షుగర్ పరీక్షలు, రక్తపోటు (బీపీ) పరీక్ష, ఈసీజీ, హిమోగ్లోబిన్ (రక్తహీనత) పరీక్ష, బరువు పరిశీలన, ఆరోగ్య–పోషకాహారంపై అవగాహన, క్యాన్సర్ పరీక్షలపై సూచనలు, ఎముకలు–కీళ్ల నొప్పులపై వైద్య సలహాలు అందించనున్నారు. వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి 2డి ఎకో పరీక్ష కూడా నిర్వహించనున్నారు. అలాగే ఉచిత మందులు పంపిణీ చేయనున్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి వేణుగోపాల్, బీమనాథ్ సత్యనారాయణ, జోగ జగదీశ్వర్, గజం రవి, పోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు ప్రొ. జయశంకర్..

### – కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో కీలక భూమిక పోషించిన తెలంగాణ సిద్ధాంతకర్త, దివంగత ప్రొఫెసర్ కె. జయశంకర్‌కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘన నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి



పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు, జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటిచెప్పి ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రవేశాల

# గోడ పత్రిక ఆవిష్కరణ

### – చదువుకు దూరమైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల ప్రతినిధి ఆగస్ట్ 6 (ప్రజాకలం)

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రవేశాల గోడ–కరపత్రికను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి రాములు, టాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలోనే చదువుకు దూరమైనప్పటికీ చదవాలనే ఆసక్తి ఉన్న యువతీ యువకులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తమ గ్రామాల్లో చదువుకు దూరమైన విద్యార్థులను గుర్తించి, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాలపై అవగాహన కల్పించి ప్రవేశాలు పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. టాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో చదువుకు దూరమైన యువతను కనీసం ఇంటర్మీడియట్ వరకు చదివించేలా టాస్‌లో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్కరాజు, సిరిపురం రాజేందర్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

### – కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం)

తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ఆత్మగౌరవ పోరాటానికి మార్గదర్శిగా నిలిచిన ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి భావజాల పునాది వేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ప్రాంతీయ అసమానతలను శాస్త్రీయ ఆధారాలు, గణాంకాలతో దేశానికి వివరించి ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని చాటి చెప్పిన గొప్ప మేధావి అని అన్నారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా, పరిపాలనా నిపుణుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనతో పాటు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి, మహిళల సాధికారతతో కూడిన సమగ్ర తెలంగాణే



జయశంకర్ ఆశయమని తెలిపారు. ఆయన నిరాడంబర జీవనం, నిస్వార్థ సేవ, ప్రజల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడమే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ్ గౌడ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### – మానాల గ్రామంలో వివో భవనం నిర్మాణ పనుల తనిఖీ



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో పెగడపల్లి, మల్యాల, కొడిమ్యాల మండలాలకు సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. యూనిట్ నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనులు నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిట్‌కు అవసరమైన యంత్రాల కొనుగోలు, నిర్వహణ విధానాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు కలెక్టర్‌కు వివరించిన ప్రకారం, యూనిట్‌లో బేలింగ్ మెషిన్, ష్రెడర్ మెషిన్, లిఫ్టింగ్ కార్ట్, వెయింగ్ మెషిన్ తదితర ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, మూడు మండలాలకు ఉమ్మడిగా ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు అవకాశం కలుగుతుందని తెలిపారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ పారిశుద్ధ్య మెరుగుదలతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) లక్ష్యాల సాధనకు మరింత దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడంలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతరం మల్యాల మండలం మానాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి భవనాన్ని త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ భవనం మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ (పీఆర్) లక్ష్మణ్‌రావు, ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ శ్రీనివాస్, స్థానిక సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రౌడీ, హిస్టరీ షీటర్లపై నిరంతర నిఘా

### శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం)

జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లలో ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు..గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో రౌడీ, హిస్టరీ, సస్పెక్ట్ షీట్ల నిర్వహణతో పాటు తరచూ నేరాలకు పాల్పడే వ్యక్తులపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల ప్రవర్తన, కదలికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన చోట బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాత నేరస్థులు మళ్లీ నేరాలకు పాల్పడకుండా వారిపై నిరంతర నిఘా ఉంచాలని, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ, హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. అలాగే రౌడీ, హిస్టరీ, సస్పెక్ట్ షీట్లలో ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్‌కు



పిలిపించి వారి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, సీఐలు కరుణాకర్, సుధాకర్, రామ్ నరసింహారెడ్డి, రాజ్‌కుమార్, సురేష్‌బాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ.. ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి




జగిత్యాల ప్రతినిధి ఆగస్ట్ 6 (ప్రజాకలం) జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పి, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి విశేష కృషి చేసి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన గొప్ప విద్యావేత్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే నిజమైన నివాళి అని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఏఓ శశికళ, ఆర్‌ఐలు, సీఐలు, ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

### - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కొనియాడారు. మెట్‌పల్లి శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడు



కొండా మురళితో కలిసి కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన అనుభవం, విజ్ఞానంతో తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో తెలంగాణపై చైతన్యం, అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయనతో పాటు ఉద్యమంలో పాల్గొన్న వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొండా మురళి, కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్, ఉపాధ్యక్షుడు ఎదులాపురం కుమార్, కోశాధికారి మద్దెనపల్లి స్వామి, గౌరవ అధ్యక్షుడు కొడిమ్యాల వెంకటస్వామి, చుతహరి గజేంద్ర, భీష్మ, మ్యాడపు అశోక్, మ్యాడపు మురళి, మ్యాడపు శ్రీనివాస్, మాలెపు ముత్తన్న, మాణిక్యం గంగాధర్, రాజన్న, వన తడుపుల తిరుపతి, భూమేశ్వర్, రవిచంద్రగిరి రామకృష్ణతో పాటు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో నిర్లక్ష్యం సహించం

### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

### - కల్వర్టు నిర్మాణంపై ఎమ్మెల్యే అసంతృప్తి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం) ప్రజల సౌకర్యాలు, పట్టణ అభివృద్ధి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, నాణ్యతలేని పనులు జరిగితే బాధ్యులపై చర్యలు




తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హెచ్చరించారు. మెట్‌పల్లి పట్టణంలోని బస్టాండ్ అవుట్‌గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, డీఈతో మాట్లాడిన ఎమ్మెల్యే డ్రైనేజీ నిర్మాణంలో జరుగుతున్న లోపాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రధాన డ్రైనేజీ వెడల్పు సుమారు 7½ అడుగులు ఉండగా, దానికి బదులుగా కేవలం 3 అడుగుల పైపులతో కల్వర్టు నిర్మించడం వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాల సమయంలో నీరు సక్రమంగా వెళ్లక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను ప్రశ్నించారు. ఇటీవల మెట్‌పల్లి పెద్ద చెరువు విషయంలో కూడా ఇలాంటి నిర్లక్ష్య నిర్ణయాల వల్ల సమస్యలు తలెత్తాయని గుర్తు చేసిన ఎమ్మెల్యే, ఇప్పుడు అదే విధానాన్ని డ్రైనేజీ నిర్మాణంలో అనుసరించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ సామర్థ్యాన్ని తగ్గించే విధంగా కాకుండా, ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ వెడల్పుకు అనుగుణంగా పూర్తి స్థాయి పైపులు ఏర్పాటు చేసి, అవసరమైతే నిర్మాణ ప్రణాళికను వెంటనే సవరించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన శాశ్వత నిర్మాణం చేపట్టాలని, భవిష్యత్తులో నీటి నిల్వ, వరదల సమస్యలు తలెత్తకుండా అన్ని సాంకేతిక ప్రమాణాలను పాటించాలని సూచించారు.

ప్రజా కలం

శుక్రవారం, ఆగస్టు 7, 2026


# గేమ్ ఛేంజర్ కానున్న సముద్ర మంథన్

ముడిచమురు, సహజవాయువు (గ్యాస్) అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు భారత్ కీలక అడుగు వేసింది. సముద్రగర్భంలో దాగి ఉన్న చమురు, గ్యాస్ నిల్వలను వెలికితీయడమే లక్ష్యంగా రూ. 84,084 కోట్ల అంచనా వ్యయంతో 'సముద్ర మంథన్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ పథకం'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద సముద్రంలోని అత్యంత లోతైన, ప్రమాదకర ప్రాంతాల్లో చమురు, గ్యాస్ అన్వేషణ కోసం తవ్వే బావులకు అయ్యే ఖర్చులో సగం లేదా గరిష్ఠంగా రూ. 650 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నేరుగా బడ్జెట్ ద్వారా భరించనుంది. ఈ పథకం కింద వచ్చే ఐదేళ్లలో, అంటే 2031 నాటికి, సముద్రగర్భంలో సుమారు 60 లోతైన, అత్యంత లోతైన బావులు తవ్వేందుకు రూ. 43,200 కోట్లు కేటాయించారు. ఒక్కో బావికి గరిష్ఠంగా రూ. 650 కోట్ల వరకు వ్యయం చేయనున్నారు. అలాగే ఆఫ్‌షోర్ ప్రాంతాల్లో సీస్మిక్, జియోలాజికల్ సర్వేలు నిర్వహించి చమురు, గ్యాస్ నిల్వల అవకాశాలను గుర్తించేందుకు రూ. 28,534 కోట్లు వెచ్చించనున్నారు. సముద్రంలో లభించే చమురు, గ్యాస్‌ను తీర ప్రాంతాలకు తరలించేందుకు గ్యాస్ పైప్‌లైన్‌లు, ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ. 10,000 కోట్లు ఖర్చు చేయనున్నారు. అదనంగా ఆఫ్‌షోర్ రంగానికి అవసరమైన యంత్రాలు, సేవలు అందించే పారిశ్రామిక జోన్‌ల అభివృద్ధికి రూ. 2,000 కోట్లు కేటాయించారు. లోతైన సముద్ర ప్రాంతాల్లో చమురు అన్వేషణలో విజయవంతం కాకపోతే భారీ పెట్టుబడులు వృథా అవుతాయనే భయంతో ప్రైవేట్ కంపెనీలు ఇప్పటివరకు ఈ రంగానికి దూరంగా ఉన్నాయి. చమురు నిల్వలు ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే తొలిసారిగా ప్రభుత్వం స్వయంగా బడ్జెట్ నిధులతో ఈ అన్వేషణలోని రిస్క్‌ను భరించేందుకు ముందుకొచ్చింది. చిన్న మొత్తాల్లో చమురు నిల్వలు లభించినా వాటిని వాణిజ్యపరంగా వినియోగించుకునేలా ప్రభుత్వ సాయంతో ఉమ్మడి పైప్‌లైన్‌లు, ప్రాసెసింగ్ మౌలిక వసతులు అభివృద్ధి చేయనుంది. దీంతో కంపెనీలపై పడే మౌలిక సదుపాయాల ఖర్చు గణనీయంగా తగ్గనుందగత పదేళ్లలో దేశంలో ముడిచమురు అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడటం 77 శాతం నుంచి 88 శాతానికి పెరిగిందిఅలాగే దేశ అవసరాల్లో సగానికి పైగా సహజవాయువు కూడా దిగుమతుల ద్వారానే వస్తోంది. 'సముద్ర మంథన్' పథకం ద్వారా ప్రతి ఏడాది 10 నుంచి 15 మిలియన్ టన్నుల అదనపు చమురు ఉత్పత్తి సాధించి, దిగుమతులను 3 నుంచి 5 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భారత్‌లో చమురు, గ్యాస్ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 1997 నుంచి విధానాలను క్రమంగా సరళీకరిస్తోంది. ఇందులో భాగంగా 2016లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ పాలసీ , ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీ లను ప్రవేశపెట్టింది. అలాగే 2025 ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చిన ఆయిల్ ఫీల్డ్స్ సవరణ చట్టం ద్వారా పన్నులు, లీజు విధానాలను మరింత సులభతరం చేసింది. ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు భారత్ తన చమురు అన్వేషణను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ సుమారు 18 నుంచి 20 బిలియన్ డాలర్ల భారీ వ్యయంతో లోతైన సముద్ర గర్భంలో డ్రిల్లింగ్ చేసేందుకు ప్రపంచవ్యాప్త టెండర్లను ఆహ్వానించింది. ఐదేళ్ల కాల పరిమితితో అత్యాధునిక డ్రిల్‌షిప్‌లు, సెమీ-సబ్ మెర్సిబుల్ రిగ్‌లను అద్దెకు తీసుకోవడమే ఈ టెండర్ ప్రధాన ఉద్దేశం. ఓఎన్‌జీసీ తన అన్వేషణ ప్రణాళికను కేవలం పాత బేసిన్‌లకే పరిమితం చేయకుండా, కొత్త సరిహద్దులను వెతుకుతోంది. ప్రస్తుతం చమురు ఉత్పత్తి అవుతున్న కృష్ణ-గోదావరి బేసిన్‌లో కార్యకలాపాలను ముమ్మరం చేయడంతో పాటు, ఇప్పటివరకు పెద్దగా అన్వేషించని అండమాన్, నికోబార్ దీవుల సమీపంలోని అత్యంత లోతైన జలాలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టులోని సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచ చమురు దిగ్గజాలైన ఎక్సాన్‌మొబిల్, బీపీ, టోటల్ ఎనర్జీస్, పెట్రోబ్రాస్‌ల సహకారాన్ని ఓఎన్‌జీసీ కోరుతోంది. ముంబైలో జరిగిన ప్రీ-బిడ్ సమావేశానికి ఇప్పటికే డజనుకు పైగా అంతర్జాతీయ సంస్థలు హాజరవ్వడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను చాటిచెబుతోంది. రష్యా చమురుపై పెరిగిన మొగ్గు.. ఒకవైపు స్వదేశీ అన్వేషణ జరుగుతుండగానే, మరోవైపు తక్షణ అవసరాల కోసం భారత్ రష్యా నుంచి భారీగా ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరియు హార్ముజ్ జలసంధి వద్ద అంతరాయాల కారణంగా ప్రపంచ సరఫరా తగ్గడంతో, భారత రిఫైనరీలు ఏప్రిల్ డెలివరీ కోసం సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల రష్యా ముడి చమురును కొనుగోలు చేశాయి. ఇది ఫిబ్రవరి నెల కొనుగోళ్ల కంటే రెట్టింపు కావడం గమనార్హం. అమెరికా ఇచ్చిన తాత్కాలిక మినహాయింపులు కూడా రష్యా నుంచి చమురు సేకరణ పెరగడానికి మార్గం సుగమం చేశాయి. సంస్కరణలకు కొనసాగింపుగానే ఇప్పుడు 'సముద్ర మంథన్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ పథకం'ను తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా భారత చమురు క్షేత్రాల్లోకి అంతర్జాతీయ ఇంధన దిగ్గజాలను ఆకర్షించడంతో పాటు, దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## పట్టాదారు పాస్‌బుక్‌లో పేరు సవరణకు లంచం డిమాండ్

### – రూ. 5వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీపీఓ





మెట్‌పల్లి రూరల్,ఆగస్టు 06: (ప్రజా కలం);

పట్టాదారు పాస్‌బుక్‌లో తప్పుగా నమోదైన పేరును సవరించడానికి లంచం డిమాండ్ చేసిన మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గ్రామ పంచాయతీ అధికారి రాజేష్ గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం. ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ రైతు తన తండ్రి నుంచి సేల్ డీడ్ ద్వారా రెండు ఎకరాల భూమిని పొందాడు. అయితే, కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్‌బుక్‌లో తండ్రి పేరు సరిగ్గా నమోదు కాకపోవడంతో పొరపాటు జరిగింది. పేరు మార్పు ప్రక్రియ కోసం సదరు రైతు మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని, మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. ఈ దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాల్సిన జీపీఓ రాజేష్, పని పూర్తి చేయడానికి రైతు నుంచి రూ. 5,000 లంచం డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. రైతు ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, గురువారం మధ్యాహ్నం రైతు నుంచి జీపీఓ రాజేష్ రూ. 5,000 లంచం తీసుకుంటుండగా రంగుల చేతులతో (రెడ్ హ్యాండెడ్‌గా) పట్టుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో భూమికి సంబంధించిన కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ ఉన్న తహసీల్దార్ సహా ఇతర అధికారుల స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. పంచుల సమక్షంలో లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన

### ఫీజు బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం – బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్

పెద్దపల్లి,ఆగస్టు 06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాల వల్ల దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లాలో జరగనున్న విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఆయనకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు ఘన స్వాగతం పలికి,శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కుండె గణేష్ మాట్లాడుతూ సుమారు రూ. 15వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను క్రిమినల్స్ అనడం సీఎం అహంకారానికి,నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన విద్యార్థుల త్యాగాలను విస్మరిస్తూ గత



బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ కూడా నడుస్తోందని విమర్శించారు.

ఇప్పటికైనా బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్,ఉప్పు కిరణ్,శివంగారి రాజేష్,ఊషణ అన్వేష్,రాజం మహంత్ కృష్ణ,ముస్త్యాల సంతోష్ కుమార్, భూతగడ్డ రాజ్ కుమార్,బొడ్డుపల్లి శ్రీనివాస్,దరుగుల రమేష్,సిందే శివసాయి,రేండ్ల వేణు,మధుకరన్,బొమ్మగోని శ్రీరామ్, హర్ష,దువ్వాసి విశాల్,దండ సతీష్,బెల్లాల వంశీ, మనోజ్,వినోద్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన సిద్ధాంతకర్త జయశంకర్

### – విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్



పెద్దపల్లి,ఆగస్టు 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) నాలుగు కోట్ల ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ఆర్ కే గార్డెన్ లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆద్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు ముఖ్యతిథిగా హాజరై పలువురు సంఘం నాయకులతో కిలిసి జయశంర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని సమైక్యవాదుల చేతిలో నలిగిపోతున్న తెలంగాణను కాపాడుకోవాలనే దృక్పథంతో జయశంకర్ సిద్ధాంతం రూపొందించారని అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాలోజు చారి,జిల్లా బీసీ సంఘం నాయకులు తాడూరి శ్రీమాన్,బొడ్డుపల్లి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు నాగుల మల్యాల ప్రసాద్, కార్యదర్శి నూతి రవీందర్,మండల అధ్యక్షులు రామోజు నరసింహాచారి,ప్రధాన కార్యదర్శి వాడకాపురం రమేష్,మాణిక్ చారి,కోటయ్య, రామ్మూర్తి చారి,రమేష్ చారి,భాస్కర్,ధనుంజయ్ చారి,తదితర విశ్వబ్రాహ్మణ మహిళలు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## క్రిసెంట్ బి.ఎడ్ కళాశాల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

### – ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

పెద్దపల్లి,ఆగస్టు 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణంలోని క్రిసెంట్ బి.ఎడ్ కళాశాల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, టీచింగ్ ప్రాక్టీస్ మరియు రికార్డుల నిర్వహణలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు కళాశాల తీరుపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ గురువారం జిల్లా విద్యాధికారికి ఏబీవీపీ నాయకులు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం 4వ సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా 45 రోజులు టీచింగ్ ప్రాక్టీస్ పూర్తి చేయాలన్నారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సంతకాలు,పాఠశాల ముద్రలతో కూడిన రికార్డులను సమర్పించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. క్రిసెంట్ బి.ఎడ్ కళాశాలలో కొందరు విద్యార్థులు కనీసం క్షేత్రస్థాయికి వెళ్లకుండానే, ప్రైవేటు పాఠశాలల సంతకాలు మరియు ముద్రలతో రికార్డులను అక్రమంగా సిద్ధం చేశారని ఆయన మండిపడ్డారు. శాతవాహన యూనివర్సిటీ మరియు విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఫైనల్ టీచింగ్ ప్రాక్టీస్ పరీక్షలను జిల్లా విద్యాధికారి అనుమతి పొందిన పాఠశాలల్లోనే నిర్వహించాలి. కానీ,ఇందుకు విరుద్ధంగా ఆగస్టు 3న సోషల్



మెథడాలజీ విద్యార్థులకు పెద్దపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో ఒకే రోజు పరీక్ష నిర్వహించారని,ఆగస్టు 5న అమర్ నగర్‌లోని అప్పర్ ప్రైమరీ ఉర్దూ పాఠశాలలో బయాలజికల్ సైన్స్ విద్యార్థులకు సంబంధించి 30 మందికి ఒకే రోజు పరీక్ష నిర్వహించేందుకు ప్రయత్నించారని,అయితే పాఠశాల ప్రిన్సిపాల్ ఇందుకు అనుమతించక పోవడంతో కేవలం 5 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. క్రిసెంట్ బి.ఎడ్ కళాశాలలో జరుగుతున్న ఈ అవకతవకలపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కళాశాలకు సంబంధించిన టీచింగ్ ప్రాక్టీస్ రికార్డులు,విద్యార్థుల హాజరు నమోదులు,ప్రధానోపాధ్యాయుల సంతకాలు మరియు ముద్రలపై సమగ్ర విచారణ జరిపి,తక్షణమే అవసరమైన రికార్డులను స్వాధీనం చేసుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మారం జగదీష్ జన్మదిన వేడుకలు




పెద్దపల్లి,ఆగస్టు06;(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ జన్మదిన వేడుకలను సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,సహాయకులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉద్యోగుల హక్కుల సాధనతో పాటు సామాజిక సేవలోనూ జగదీష్ ముందుంటారని కొనియాడుతూ,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా, ఉద్యోగ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీధర్,జిల్లా సంఘ నాయకులు కొమురయ్య,మహేందర్ రెడ్డి,శ్రీధర్,శ్రీనివాస్, వివిధ యూనిట్ల భాద్యులు పురుషోత్తం రెడ్డి,సందీప్ రావు భాగ్యమ్మ,రాజిరెడ్డి, రాజాప్రసాద్,రామచంద్రం,సుధాకర్ రెడ్డి,తనూరాయ్,అఖిల్,సాయి, వినయ్, వరప్రసాద్ కార్యవర్గ సభ్యులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

## కొడుకు పుట్టినరోజు సందర్భంగా ప్లేట్లెట్స్ దానం..

### – మానవత్వాన్ని చాటిన ఉదయ్ కుమార్ నేత

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజాకలం)

కొడుకు పుట్టినరోజును సేవా కార్యక్రమంతో గుర్తుండిపోయేలా జరుపుకున్నారు ఉదయ్ కుమార్ నేత. తన కుమారుడు ఎనుగుందుల హిమాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి బి పాజిటివ్ రక్తం లేదా ప్లేట్లెట్స్ దానం చేయాలని ఎదురుచూశారు. ఈ విషయాన్ని 102 సార్లు రక్తదానం చేసిన బ్లడ్ డోనర్ బాబుజన్‌కు తెలియజేయగా, గురువారం ఉదయం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దయాలసిస్ రోగి రేణుకకు అత్యవసరంగా బి పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరమని సమాచారం అందించారు. వెంటనే ఉదయ్ కుమార్ జగిత్యాలలోని భారతి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని ప్లేట్లెట్స్ దానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కొడుకు పుట్టినరోజు సందర్భంగా ఒకరి ప్రాణం కాపాడే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని, రోగి రేణుక త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తూ, పుట్టినరోజులు వంటి ప్రత్యేక సందర్భాలను సామాజిక సేవకు వినియోగించుకోవడం ఆదర్శనీయమని కొనియాడారు.




### మృతుల కుటుంబాలను పరామర్శించి, నివాళులర్పించిన

## మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు, సర్పంచ్



( వరంగల్/ పర్వతగిరి ) ఆగస్టు 06, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన నీరటి కొమురమ్మ, మరియు చిదురు ఏకాంబ్రశీ గార్లు అనారోగ్యం తో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్, కాంగ్రెస్ నాయకులతో పరామర్శించి, పార్థివదేహాలకు పూలమాల వెసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించి అర్థిక సహాయం అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుసం రామ్‌చందర్, ఉప అధ్యక్షులు చెనమాల నర్సయ్య, ఉప సర్పంచ్ అనిత రమేష్, జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి బొట్ల మహేంద్ర, మైనారిటి నాయకురాలు సుల్తానా, చిదురు తిరుపతి, మాజీ వార్డ్ సభ్యులు నాగుల బాబు, నిరటి వెంకన్న, చిధురు మల్లేష్, నాగుల రాజు, బొట్ల కనుకరాజు, బొట్ల వెంకన్న, గొల్లా వీరస్వామి, గొల్లా మోహన్, నిరటి సంపత్, గోనే వెంకన్న, చిధురు సమ్మయ్య, చిదురు రామదాసు, చిదురు రాజు, నాగుల వీరస్వామి, తుంగ సాయిలు, స్వామి తధితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు : ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

గొల్లపల్లి ఆగస్టు 06 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మండల రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామంలోని అనుమానస్పద ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం పీడీఎస్ ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని అక్రమ నిల్వ చేయరాదని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని ఇలాంటి వాటి పై అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టా ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు లేదా రవాణా సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాపురెడ్డి ,జీపీఓ కిషన్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు



(వరంగల్/ పర్వతగిరి) ఆగస్టు 06, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన నీరటి కొమురమ్మ, చిదురు ఏకాంతం, గార్లు అనారోగ్యం తో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, వార్డు సభ్యులు తుంగ రాజు, ఇస్లావత్ హరీష్, కొప్పు రాజు, బొట్ల వెంకన్న బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, నాయకులు చింతపట్ల సునీల్ రావు, అంబటి కుమార్, బందారపు రంజిత్, ఎం.డి శంశోద్దీన్, గోనె వెంకన్న, నీరటి సంపత్, లు పరామర్శించారు. పార్థివదేహాలకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఉద్యోగికి తీవ్ర గాయాలు

### అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా..?



వాజేడు ఆగస్టు 06 ( ప్రజా కలం) ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే కొందరు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కింది స్థాయి ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్నారని ఉద్యోగులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పేరూరు ఫీడర్ వద్ద విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగి అట్టం రాజబాబు రాంగ్ ఎల్‌సీ (ఔతీశీఅస్త్ర ాజ) ఇవ్వడంతో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న కొందరు పేరూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో విద్యుత్ శాఖలో భద్రతా ప్రమాణాల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే సమయంలో సరైన భద్రతా చర్యలు పాటించకపోవడం, ఎల్‌సీ జారీ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు అమలు చేయాలని ఉద్యోగులు, స్థానికులు కోరుతున్నారు.

## గండి రామన్న దత్త సాయి ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం



నిర్మల్ ఆగస్టు 06 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నూతనంగా నియమితులైన గండి రామన్న దత్త సాయి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టే శేఖర్, ధర్మకర్త ఆకుల నర్సయ్యలను గురువారం స్థానిక ఆలయంలో శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు చిట్యాల చిన్నయ్య, గుమ్ముల అశోక్, దాంజేవార్ శ్రీనివాస్, లక్కాకుల నరహరి, గోవర్ధన్, భూషణ్, నారాయణ, కటారి బాలరాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు

### - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 06. కలెక్టర్ కార్యాలయంలోని మహిళా శక్తి క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. గురువారం ఆమె మహిళా సంఘాలతో నిర్వహిస్తున్న మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. అందిస్తున్న ఆహారం నాణ్యత ఎలా ఉందని, ఏవైనా ఇబ్బందులు లేదా ఫిర్యాదులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. ఆహార నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినా లేదా నాసిరకం ఆహారం అందిస్తున్నట్లు తేలినా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్ నిర్వహణలో పరిశుభ్రత, ఆహార నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.



# పున్నేలు గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### - 20 వేల ఆర్థిక సహాయం అందించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సుధీర్ గౌడ్

ఐనవోలు, ఆగస్టు 6:- (ప్రజాకలం ప్రతినిధి) ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో ప్రహరీ గోడ కూలి అదే గ్రామానికి చెందిన గుడికందుల లక్ష్మీకాంతమ్మ (70) మృతి చెందిన ఘటన పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కే. దిలీప్ రాజ్‌హా సూచనలతో ఐనవోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సుధీర్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జేబీఎం చైర్మన్ జన్నపు రెడ్డి రుగ్వేద్ రెడ్డి, ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాయపురం సాంబయ్య, బొల్ల ఇలయ్య, రావుల రాజు, బొల్ల ఉప్పలయ్య, కత్తి రాజు, చేవ్వ లోకేష్, బొల్ల పెల్లి రాజు, ఇల్లందుల ఎలీషాతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్‌కు ఘన సన్మానం

### - పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు



వరంగల్, ఆగస్టు 6: (ప్రజాకలం ప్రతినిధి)

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మీసాల ప్రకాష్ ని గురువారం ఉదయం దయానంద్ కాలనీలోని వారి నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి, ఓబీసీ నాయకులు ఉల్లెంగల యాదగిరి, రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ బండారి జనార్దన్ గౌడ్, రాష్ట్ర సేవాదళ్ కార్యవర్గ సభ్యులు పల్లెపు యాదగిరి, హనుమకొండ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సయ్యద్ రఫీద్ దిన్ తదితరులు పాల్గొని మీసాల ప్రకాష్ గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ మీసాల ప్రకాష్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు.

## సామాజిక తెలంగాణే ఆచార్య జయశంకర్‌కు నిజమైన నివాళి

### - అయన ఆశయ సాధనకు సమష్టిగా కృషి చేయాలి: డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్‌నగర్ ప్రజా కలం, ప్రతినిధి ఆగస్టు 6 :

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని, భౌగోళిక తెలంగాణతో పాటు సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సమాజంలోని అన్ని వర్గాలు సమష్టిగా కృషి చేయాలని మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా బ్రహ్మంగారి మఠంలో ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన మేధోపోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయన కలలుగన్న సామాజిక తెలంగాణ లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, ప్రకృతి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. చెరువులు, కుంటలు, అడవుల సంరక్షణను ప్రజా ఉద్యమంగా మలచాలని పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవాసమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కందమూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ ఆశయాల అమలే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణంలో ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాలమూరు అధ్యయన వేదిక నాయకుడు రాఘవాచారి, బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ తెలంగాణకు దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాల అమలే నిజమైన నివాళి అని, సామాజిక తెలంగాణ సాధన కోసం ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులను ఘనంగా సన్మానించారు. జక్కా గోపాల్, గంజి లక్ష్మి, జీకే కృష్ణ, రజక సంఘం నాయకుడు శివ, ప్రభాకరాచారి, అటవీ శాఖకు చెందిన ప్రభాకర్ తదితరులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సేవాసమితి సభ్యులు, సామాజిక కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ భారతి మాడ్యూల్‌లపై పూర్తి అవగాహనతో సేవలు అందించాలి:

### - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజాకాలం ప్రతినిధి ఆగష్టు 06: భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం భూ భారతి రిజిస్ట్రేషన్, సక్సెషన్ మాడ్యూల్‌లపై జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి రిజిస్ట్రేషన్, సక్సెషన్ మాడ్యూల్‌లపై ప్రతి ఉద్యోగి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. భూ రికార్డులకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా, తప్పిదాలకు తావులేకుండా నమోదు ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలంటే ఉద్యోగుల సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. భూ భారతి వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. శిక్షణలో అందించిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని ,ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్,, మాస్టర్ ట్రైనర్లు, జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్‌లో రెండు వైన్స్ షాపుల్లో చోరీ..

### - దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

(వరంగల్/పర్వతగిరి) ఆగస్టు 06, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో గురువారం తెల్లవారుజామున రెండు వైన్స్ షాపుల్లో చోరీ జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామంలోని వెంకటేశ్వర వైన్స్, దుర్గ శ్రీ వైన్స్ దుకాణాలను లక్ష్యంగా చేసుకున్న దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుండగులు ముందుగా సీసీ కెమెరాలకు అనుసంధానంగా ఉన్న కరెంట్ వైర్లను తొలగించి, అనంతరం షాపు వెనుక భాగంలోని డోర్ గ్రిల్స్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడైంది. చోరీకి గురైన నగదు, మద్యం సీసాలు లేదా ఇతర ఆస్తుల విలువపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి ఆధారాలు సేకరిస్తున్నారు. సీసీటీవీ వ్యవస్థను ధ్వంసం చేయడంతో పాటు దుండగులు అనుసరించిన విధానంపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. చోరీ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, నష్టం అంచనా, దుండగుల ఆచూకీపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## కోలూర్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంల పంపిణీ



తానూర్, ఆగస్టు 06(ప్రజా కలం): మండలంలోని కోలూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవరావు పాల్గొని విద్యార్థులకు దుస్తులను అందజేశారు, ప్రభుత్వం అందించిన ఈ బట్టలను ఐకేపీ వివోఏ ముత్యం ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కుట్టించినట్లు తెలిపారు, విద్యార్థులు క్రమం తప్పకుండా బడికి రావాలని కోరారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్షద్, పంచాయతీ కార్యదర్శి దత్తారెడ్డి, నాయకుడు అల్తాఫ్, వార్డ్ మెంబర్ రషీద్, కారోబారీ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్గావ్‌లో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై డీఈ తనిఖీ

తానూర్, ఆగస్టు 06(ప్రజా కలం): మండలంలోని వడ్గావ్ గ్రామంలో నిర్మాణం జరుపుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను గురువారం పంచాయతీరాజ్ డీఈ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పురోగతి, వాడుతున్న సామగ్రి నాణ్యతతో పాటు నిధుల విడుదల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న ఇళ్లను స్వయంగా తనిఖీ చేసి, పనుల ప్రగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదం సుమన్ బాయి గోవిందరావు పటేల్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నీలిపల్లికి బస్సు నడుపుతాం

### - గద్వాల డిపో మేనేజర్ హామీ



ప్రజా కలం ఆగస్టు 6 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామానికి సకాలంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు పెద్దలు డిపో మేనేజర్ శ్రీధర్ స్పష్టమైన హామీ ఇచ్చారు. గురువారం చర్ల గార్లపాడు స్టేజి వద్ద నీలిపల్లి గ్రామ విద్యార్థులు, గ్రామస్తులు చేపట్టిన రాస్తారోకో ఆందోళనపై ఆయన సానుకూలంగా స్పందించారు. గ్రామం నుండి గద్వాల, మల్దకల్ ప్రాంతాల్లోని పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థుల ఇబ్బందులను తాము గుర్తిస్తున్నామని డిఎం తెలిపారు. ఆందోళన స్థలానికి వెళ్లిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ అందించిన నివేదిక ఆధారంగా డిపో మేనేజర్ జిల్లా అధికారులకు సమాచారం అందించి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఇకపై బస్సులను కేవలం స్టేజి వరకే పరిమితం చేయకుండా, ఉదయం మరియు సాయంత్రం వేళల్లో నేరుగా నీలిపల్లి గ్రామం లోపలకి నడుపుతామని భరోసా ఇచ్చారు. విద్యార్థులను ఎక్కించుకోకుండా వెళ్లే సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డిపో మేనేజర్ అధికారికా హామీతో విద్యార్థులు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వరయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ కె విష్ణు, ప్రవీణ్, కిషోర్, అంజి, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'తల్లిపాల వారోత్సవాలు'

తానూర్,ఆగస్టు 06(ప్రజా కలం): మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ నిఖిత, స్థానిక సర్పంచ్ సుగంధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవజాత శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అమృతం లాంటివని పేర్కొన్నారు, తల్లులు పాటించాల్సిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు,బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు,శిశువు జన్మించిన మొదటి ఆరు నెలల పాటు నీళ్లు కూడా ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని స్పష్టం చేశారు. పోషకాహార ప్రాముఖ్యత: ఆరు నెలల తర్వాత బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలతో పాటు ఇంట్లో తయారు చేసిన పోషకాహారాన్ని అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనిత ,సావిత్ర , సరస్వతి ,మనీష ,వందన, ఆశా వర్కర్లు వందన,చంద్రకళ,ఆయా సంరక్షకులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ
- భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందిస్తాం
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



పాలేరు ఆగస్టు 06(ప్రజా కలం న్యూస్ )

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ.1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారం-భద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందించిందని, గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయ లేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలు చేయని విధంగా తెలంగాణ లో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఇటీవల రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నింటినీ రాబోయే కొద్ది నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. పాలేరుప్రాంతంలో భూ రీ-సర్వే చేపట్టామని, పరిశీలించి అర్హులైన వారికి పట్టాదారు పాస్‌బుక్ లు అందిస్తామని చెప్పారు. నకిలీ పాస్ బుక్ లను రద్దు చేసి, సర్వే ఆధారంగా ప్రతి రైతుకు న్యాయబద్ధమైన భూమికి పాస్‌బుక్ అందజేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చే ప్రభుత్వంగా ముందుకు సాగుతామని, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దున్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎస్‌వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం ప్రాథమిక పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# రూ.30 లక్షలు మంజూరు

- విద్యార్థుల కోసం సొంత నిధులతో షెడ్ నిర్మించిన ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను అభినందించిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పాఠశాల పునరుద్ధరణ పనులకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశం

పాలేరు ఆగస్టు 06(ప్రజా కలం న్యూస్ )

తిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి




గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం కథనానికి స్పందించిన అధికారులు

- బురదతో గుంతల మయమైన రోడ్డుకు మరమ్మత్తులు
- మున్సిపాలిటీ అధికారుల పనితీరుకు హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



మరిపెడ ప్రజాకలం న్యూస్ ఆగస్టు 6

డొంకలని తలపిస్తున్న మున్సిపాలిటీ రోడ్లు అంటూ ప్రజాకలం రాసిన శీర్షికకు అధికారుల నుండి విశేష స్పందన లభించింది స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపాలిటీ చైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి బురద గుంతల మయంగా ఉన్నటువంటి మరిపెడ బంగ్లా 5వ వార్డు బోడ అమృనాయక్ తండాలో రోడ్డును పరిశీలించారు.

అనంతరం ప్రజలు ఆ రోడ్డుపై పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనే గుంతలు లేకుండా మరమ్మత్తులు చేపించారు రెండు రోజుల్లో తాత్కాలికంగా రోడ్డుపై మళ్లీ వర్షం వస్తే బురద కాకుండా కంకరతో చిప్స్ పోయిస్తామన్నారు 10 నుండి 15 రోజులలోగా సిసి రోడ్డు కూడా వస్తుంది ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదు అని హామీ ఇచ్చారు దీంతో గత కొంతకాలంగా ఆ రోడ్డుపై ఇబ్బందులు పడుతున్న ప్రజలు హర్షం వ్యక్తం


ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
06 Aug 2026 - Page 8

చినుకు పడితే చిత్తడి చిత్తడే

డొంకలను తలపిస్తున్న మున్సిపాలిటీ రోడ్లు - బురదలోనే బడికి పోతున్న బాలలు.
పేరుకే మున్సిపాలిటీ - కనీస సౌకర్యాలూ కరువు
మౌలిక వసతులపై మండిపడ్డ బోడ అమృత్ నాయక్ తండా 5 వ వార్డు ప్రజలు

చేస్తూ అధికారులను అభినందించారు ముఖ్యంగా చిన్నారుల వీడియో వైరల్ కావడంతో ఈ విషయంపై స్పందించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రోడ్డు తొందరగా వేయించాలని కోరారు

# కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

- పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్ ఆగస్టు06(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

ఈ జయంతి వేడుకలలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేయాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.

ఈ జయంతి వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శంకర్, డిఈఓ భోజన్న, జిల్లా ఖజానా అధికారి సరోజ, ఎల్డిఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తికి చిరునామాలైన జయశంకర్ సార్, గద్దర్‌కు ఘన నివాళులు : డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

ఖమ్మం ఆగస్టు 06(ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర సాధనలో విశిష్ట పాత్ర పోషించిన ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి, ప్రజాకవి బహుజన యుద్ధనౌక గద్దర్, వర్ధంతి సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ( టీఎంహెచ్డీ డి ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (దళితరత్న) ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ సార్, గద్దర్ కి చెరగని స్థానం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సార్ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను గణాంకాలతో సహా దేశానికి వివరించి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాల పాటు సజీవంగా నిలిపిన ఘనత జయశంకర్ సార్‌కే దక్కుతుందని అన్నారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి రాష్ట్ర సాధన కోసం సైద్ధాంతికంగా ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ఆయన త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని తెలిపారు. జయశంకర్ సార్ సేవలకు గుర్తింపుగా నాటి ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాకు "జయశంకర్ భూపాలపల్లి" జిల్లా అని పేరు పెట్టడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు.

అలాగే బహుజన యుద్ధనౌక గద్దర్, వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ, గద్దర్ తన పాటలతో, ప్రజా చైతన్యంతో, ఉద్యమ స్ఫూర్తితో అణగారిన వర్గాలకు గొంతుకగా నిలిచారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ యువత జయశంకర్ సార్ ఆశయాలు, గద్దర్ చూపిన ప్రజా ఉద్యమ మార్గాన్ని కొనసాగిస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావాలని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు పాల్గొని జయశంకర్ సార్, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

# పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 06:

కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ప్రజావాణి దరఖాస్తులు, ఆర్‌టీఐ దరఖాస్తులు, కోర్టు కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను నిబంధనలకు అనుగుణంగా పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఫైళ్లను పరిశీలించే సమయంలో సంబంధిత చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు, నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి స్పష్టమైన అభిప్రాయంతో ఫైల్‌ను సమర్పించాలని చెప్పారు. సందేహాలు ఉంటే సంబంధిత అధికారులతో లేదా తనతో చర్చించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులు కాత్యలయం పనివేళల్లో సమయ పాలన పాటించాలని , బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని హెచ్చరించారు.

ప్రతి సెక్షన్ ఉద్యోగి తన శాఖకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు, తాజా మార్గదర్శకాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఫైళ్ళను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

పాత దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా కొత్త ఫైళ్లను ముందుగా పరిష్కరించడం సరికాదని పేర్కొన్న కలెక్టర్, ముందుగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని



ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను స్వయంగా గుర్తించి పరిష్కారానికి చొరవ చూపే ఉద్యోగులను తాను గమనిస్తున్నానని తెలిపారు. కలెక్టరేట్‌కు ఉద్యోగులే వెన్నెముక అని, వారు సమర్థవంతంగా పనిచేస్తేనే కార్యాలయానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పై సమీక్ష

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించి దరఖాస్తుదారులకు త్వరగా సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. రా.తహసీల్దార్ లేదా ఇతర శాఖలకు పంపాల్సిన దరఖాస్తులను వెంటనే ఫార్వర్డ్ చేయాలని చెప్పారు. అలాగే ఆర్‌టీఐ దరఖాస్తుల పరిష్కారంలో కూడా ఎలాంటి జాప్యం ఉండరాదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతివాదిగా ఉన్న కోర్టు కేసుల్లో సంబంధిత శాఖలు వెంటనే కౌంటర్ దాఖలు చేసి దాని ప్రతిని సంబంధిత సెక్షన్‌కు అందజేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌ను ఏదైనా కేసులో పార్టీగా చేర్చిన వెంటనే ఆ విషయాన్ని పరిపాలన అధికారికి తెలియజేయాలని, కోర్టులో దాఖలు చేసిన అన్ని పత్రాల ప్రతులను సంబంధిత సెక్షన్‌లో రికార్డుగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణ రాజు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తానూర్ లో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు

తానూర్, ఆగస్టు 06(ప్రజా కలం): మండల కేంద్రంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపడమే కాకుండా, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. విఠల్ రెడ్డి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నాయకులు కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నారాయణరావు పటేల్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సాగర్ బాయి- రాజన్న, మాజీ జెడ్పీటీసీ ఉత్తం బాలేరావు,నాయకులు పోత రెడ్డి, స్థానిక సర్పంచ్ సుగంధ -మాధవ్ రావు పటేల్, అబ్దుల్ గని తదితర నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసిన టిజిఎన్ పిడిసిఎల్ నూతన ఎస్ఈ ఎ. రమేష్

నిర్మల్ ఆగస్టు 06(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లాకు బదిలీపై వచ్చిన విద్యుత్ శాఖ (టిజిఎన్ పిడిసిఎల్) నూతన ఎస్ఈ ఎ. రమేష్ బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతగా పని చేసి శాఖకు జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఈ ఎ. రమేష్ కు ఈ సందర్భంగా జిల్లా అధికారులు స్వాగతం పలికారు. శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఇక్కడ ఎస్ ఈ గా పనిచేసిన సుభాష్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.



## మద్యానికి బానిసై యువకుని ఆత్మహత్య



నిర్మల్ ఆగస్టు 06 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) కుబీర్ మండలంలోని రంజని తండాకు చెందిన జాధవ్ కైలాష్ (42)గురువారం తన స్వంత వ్యవసాయ పొలంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అతను మద్యానికి బానిసై, జీవితంపై విసుగు చెంది ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. మృతుని భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎల్కూర్ లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు




ప్రజా కలం ఆగస్టు 6 గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జయశంకర్ చిత్రపటానికి సర్పంచ్ వినోద్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధానే ఏకైక శ్వాసగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాషి, గ్రామ పెద్దలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

పాలేరు ఆగస్టు 06( ప్రజా కలం న్యూస్ )కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అజిత కుమారి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పడంలో,ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని వివరించారు. విద్యార్థులు జయశంకర్ సార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు సమాజ సేవ పట్ల కూడా చైతన్యం కలిగి ఉండాలని సూచించారు. జయశంకర్ సార్ నిరాడంబర జీవనం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.



## "సౌభాగ్య"తో 5.15 లక్షల కుటుంబాలకు విద్యుత్

**- దేశవ్యాప్తంగా 2.86 కోట్ల కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు**

**- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం.**



ఖమ్మం ఆగస్టు 06( ప్రజా కలం న్యూస్)

ప్రధాన మంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన (సౌభాగ్య) పథకం ద్వారా దేశవ్యాప్తంగా 2,86,13,424 కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు కల్పించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో తెలంగాణలో 5,15,084 కుటుంబాలకు విద్యుత్ అందించామని పేర్కొంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నలకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషితో 24 గంటల విద్యుత్‌లో దేశంలోనే ముందంజ

2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా రోజుకు సగటున 22.36 గంటలు విద్యుత్ సరఫరా జరుగుతుండగా, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కృషితో ఇక్కడ 24 గంటలు విద్యుత్ అందుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. విద్యుత్ పంపిణీ బాధ్యత రాష్ట్రాల పరిధిలోనే ఉంటుందని, విద్యుత్ వినియోగదారులకు 24x7 సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొంది.

పీవీటీజీ గృహాలకు విద్యుదీకరణ పూర్తి

రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్ డి ఎస్ ఎస్ )లోని పీఎం-జన్‌మన్ కార్యక్రమం కింద తెలంగాణలో 3,884 పీవీటీజీ గృహాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయగా, అన్ని గృహాలకు విద్యుదీకరణ పూర్తయినట్లు కేంద్రం తెలిపింది. ఇందుకోసం రూ.6.79 కోట్ల వ్యయానికి ఆమోదం లభించగా, రూ.4.07 కోట్ల కేంద్ర బడ్జెట్ సాయం మంజూరై, రూ.2.07 కోట్లు విడుదలయ్యాయని వివరించారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**- బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు**

ప్రజా కలం ఆగస్టు 6 (గద్వాల ప్రతినిధి)

జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన సిద్ధాంతకర్త, స్వయంపాలన స్వాప్నికుడు 'ప్రొఫెసర్ జయశంకర్ సార్' జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పూలమాలవేసి,కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం,మార్గదర్శకత్వం, త్యాగం చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ముందుకు నడిపించారని, అచంచల సంకల్పం,మొక్కవోని దీక్ష,సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు.తెలంగాణ గౌరవాన్ని, సామాజిక-రాజకీయ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్ని పరిరక్షించుకోవడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని పునరుద్ఘాటించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను



దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, తాగునీరు, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో విశిష్టమైన పురోగతి సాధిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సకల జనుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ కలల తెలంగాణను సాకారం చేసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట

**- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**- పంట మార్పిడి విధానాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

నిర్మల్ ,ఆగస్టు 06(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయ సాగును ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులతో కలిసి సేంద్రీయ వ్యవసాయం, మార్కెటింగ్, ఉద్యానవన పంటల సాగు, ప్రభుత్వ ప్రోత్సాహం, రైతుల సంక్షేమం తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు సేంద్రీయ సాగుపై దృష్టి పెట్టాలని, సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి పంట మార్పిడి విధానాలను విధిగా పాటించాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ పంటల ఉత్పత్తుల నాణ్యత పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక విధివిధానాలను రూపొందిస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రీయ ఉత్పత్తులకు అద్భుతమైన డిమాండ్ ఉందని, రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులకు సరిపడినంత ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి రసాయనిక ఎరువులు వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోడు భూముల సమస్యలు, మార్కెటింగ్ సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మందాపు 2 లక్షల ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న, జొన్న, సోయా, కందులు వంటి పంటలను ఎక్కువగా పండిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆయిల్




పామ్, పండ్లు, కూరగాయలు, పూల సాగు వంటి ఉద్యానవన రంగం వైపు రైతులను మళ్లిస్తున్నట్లు చెప్పారు. శ్రీరాంసాగర్, కడెం, గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టుల కింద జిల్లాలో సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం దాదాపు 20 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగు జరుగుతుండగా.. ఇందులో 8,300 ఎకరాల్లో ఆయిల్ పామ్, 5 వేల ఎకరాల్లో పసుపు సాగవుతున్నాయని వివరించారు. ఈ ఏడాది ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని అధిగమించామని తెలిపారు. రెవెన్యూ మ్యాపులు లేని 14 గ్రామాల్లో దాదాపు 30 వేల ఎకరాలకు గాను సర్వే చేపడుతున్నామని, అలాగే మరో 70 గ్రామాల్లో 62 వేల ఎకరాల భూముల సర్వే పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. భూ భారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కె.వి.ఎన్. రెడ్డి, భవానీ రెడ్డి, రామ్‌గోపాల్ రెడ్డి, సునీల్ కుమార్, గంగాధర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి.ఎఫ్.ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సర్ కు నివాళ్లు..

**ఆయన అంకితభావం,నిజాయితీ స్ఫూర్తి..**

**తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త..**



సిటీబ్యూరో:ఆగస్టు6:ప్రజాకలం ప్రతినిధి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి బాటలు వేసింది ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కొనియాడారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఏర్పాటు చేయగా ఆయన పాల్గొన్నారు.ఆ సందర్భంగా ఆయన ప్రొఫెసర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన అమూల్యమైన సేవలను గుర్తు చేశారు.గాంధేయ మార్గంలో పోరాటం చేయాలని ప్రజలను చైతన్యం చేశారని వివరించారు.అంకితభావం, నిజాయితీ ,ప్రజాసేవ నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అధికారులు పాల్గొన్నారు..

ఇక నుంచి కాగితరహిత విధానంలోనే

## ఐఎఫ్ఎంఎస్ బిల్లులు సమర్పించాలి

**- జిల్లా ఖజానా అధికారి సరోజ**



నిర్మల్ ,ఆగస్టు 06(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కాగిత రహిత విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ఎంఎస్ ద్వారా పేపర్‌లెస్ బిల్లుల సమర్పణ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని జిల్లా ఖజానా అధికారి సరోజ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధిత బిల్లులన్నిటినీ ఆగస్టు 15 వ తేదీ నుండి ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలని ఆమె వివరించారు. ఈ విధానం అన్ని ప్రభుత్వ శాఖలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. జిల్లా లోని అందరూ డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్స్(డిడిఓ) ఇకపై బిల్లులను ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు. బిల్లులతో పాటు అవసరమైన స్కాన్ చేసిన ఆధార పత్రాలను తప్పనిసరిగా జత చేయాలి అని తెలిపారు. సమర్పించే పత్రాలన్నీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం - 2000 ప్రకారం చెల్లుబాటు అయ్యే డిజిటల్ సంతకంతో ధృవీకరించాలని పేర్కొన్నారు.

15 ఆగస్టు 2026 నుంచి ట్రెజరీ కార్యాలయాలకు హార్డ్ కాపీ బిల్లులను (కాగిత రూపంలో) సమర్పించరాదని వివరించారు. జిల్లాలోని అన్ని ఉపకోశాధికారి కార్యాలయ అధికారులు (ఎస్టీవో) తమ పరిధిలోని అన్ని కార్యాలయాలకు ఈ ఆదేశాలను తెలియజేసి అమలు చేయాలి అని ఆదేశించారు. ఈ నిర్ణయం ద్వారా బిల్లుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించబడుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

### ఆలయాల పనుల ఆమోదంకై మంత్రి సురేఖను కలిసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ముధోల్ : తానూర్,ఆగస్టు 06(ప్రజా కలం): ముధోల్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల పనులకు టెండర్ అప్రూవల్స్ ఇచ్చి పనులు ప్రారంభించాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు, గురువారం సచివాలయంలో మంత్రిని కలిసిన ఆయన.. సోమేశ్వర్ తండా, రంగశివుని తండా, మొగిలి, తానూర్ ఆలయాల పనులతో పాటు కుబీర్, దొడపూర్, గొల్లమడ, హంగీర్గ ఆలయాలకు వెంటనే టెండర్ అనుమతులివ్వాలని విన్నవించారు.?ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావులకు ధన్యవాదాలు తెలిపారు, అలాగే బ్రహ్మేశ్వర్, లింగ గ్రామాల ఆలయాలకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## తానూర్ మండలంలో విద్యుదాఘాతంతో రైతు మృతి



తానూర్, ఆగస్టు 06(ప్రజా కలం): మండలంలోని మహలింగి గ్రామానికి చెందిన రైతు మేఘాజి నారాయణ (49) విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణ బుధవారం రోజు వారీ పనుల్లో భాగంగా తన వ్యవసాయ చేనులో పంటకు నీరు పెట్టేందుకు వెళ్లాడు, అక్కడ బోరు మోటార్ ఆన్ చేస్తుండగా, ఊడిపోయిన సర్వీస్ వైర్ ప్రమాదవశాత్తు తగలడంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురై స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు, మృతునికి భార్య లక్ష్మి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు, భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తానూర్ ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు.

## ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనదే**

**గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్**

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ లోని పల్లె




ప్రకృతి వనం పండ్ల మొక్కలు పూల మొక్కలు ఆరు రకాల మొక్కలు గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది. గ్రామ ప్రజలు మొక్కలను రక్షించుకోవాలని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతి వనంలో మనం ఇంటి ముందల చెట్ల మొక్కలను నాటడం మంచిది వర్షాలు మంచిగా కురుస్తాయి మంచి ఆరోగ్యవంతంగా ఉంటాము గ్రామ ప్రజలకు ఇంకుడు గుంతలు మరి చెట్ల మొక్కలు పెంపాలని కోరుకుంటూ గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ ఏం రవి, ఎం మోహన్, కే రాజు, ఏం శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ మహేష్, గ్రామ మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం లోని పోచారం ప్రాజెక్టు నుండి ఖరీఫ్ సీజన్ కు గాను సాగునీటిని శుక్రవారం ఉదయం 11 గంటలకు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల చేత



విడుదల చేయనున్నట్లు డి ఈ కిష్టయ్య తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం పోచారం ప్రాజెక్టు నిండుతుందా ? లేదా ? అనే సందేహాల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మోస్తారు వర్షాలకు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరిన వరద నీటితో పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. దీంతో ప్రాజెక్టు కింద సాగవుతున్న పంట పొలాల కోసం మొదటి విడతగా శుక్రవారం నీటిని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి విడత సాగునీటి విడుదల ఈ నెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని, 15 రోజులపాటు 0.324 టీఎంసీలు విడుదల చేస్తామన్నారు. మొత్తం ప్రాజెక్టు కింద సాగుతున్న పంట పొలాల కోసం నాలుగు విడతల్లో నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు.

# బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆహ్వానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో వచ్చే ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగ ఉత్సవాలకు విచ్చేయాలని ఆలయ కమిటీ సభ్యులు



గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానాన్ని స్వీకరిస్తూ బోనాల ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పాంౖడే వినోద్, పప్పు వెంకటేశం, ప్యాలాల రాములు, మంచిర్యాల విద్యాసాగర్, గాదె తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ గ్రామ చెరువు కట్ట తెగిన ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 06:

బుధవారం అర్ధరాత్రి సమయంలో సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో ఉన్న చెరువు కట్టకు భారీగా భుంగ పడటంతో చెరువు కట్ట తెగిపోయి , చెరువులోని నీరు పూర్తిగా బయటకు వెళ్లిపోయింది. ఈ ఘటనతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

ఈ నేపథ్యంలో గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., సంఘటన స్థలాన్ని సందర్శించి చెరువు కట్ట పరిస్థితిని



క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు కట్ట తెగిపోవడానికి గల కారణాలు,నీటి ప్రవాహం దిశ , జరిగిన నష్టం , సమీప గ్రామాలపై ప్రభావం , ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఘటన అనంతరం పోలీసులు అప్రమత్తమై స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద ప్రజలు సంచరించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలని , అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు పికెట్లను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువులు , వాగులు , కాలువలు , వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలకు ప్రజలు వెళ్లరాదని , పిల్లలను నీటి వనరుల వద్దకు పంపవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 112 కు సంబంధిత సమాచారం అందించాలని కోరారు.

ఈ సందర్భంగా ధర్పల్లి సి.ఐ బిక్షపతి , సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ , ధర్పల్లి ఎస్సై జి. సందీప్ , గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# నిజామాబాదు అటవీ భూముల ఆక్రమణాల నివారణ , తొలగింపులపై పోలీసు శాఖ

## - అటవీశాఖ అధికారుల సమన్వయ సమావేశం




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 06:

నిజామాబాదు జిల్లాలో అటవీ భూముల ఆక్రమణలను సమర్థవంతంగా అరికట్టడం , ఇప్పటికే జరిగిన ఆక్రమణలను చట్టపరంగా తొలగించడం , అటవీ సంపదను సంరక్షించడం , పర్యావరణ పరిరక్షణకు అవసరమైన సమన్వయ చర్యలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా గురువారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ అండ్ కంట్రోల్ హాల్‌లో పోలీసు శాఖ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., మరియు జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. పోలీసు శాఖ , అటవీశాఖకు చెందిన ఉన్నతాధికారులు , డివిజనల్ అధికారులు , ఫీల్డ్ స్థాయి అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ అటవీ భూముల ఆక్రమణలు ప్రభుత్వ ఆస్తికి , పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగించే అంశమని పేర్కొన్నారు. అటవీ భూములపై ఎటువంటి అక్రమ ఆక్రమణలు , అక్రమ నిర్మాణాలు , భూమి మార్పిడి , చెట్ల నరికివేత , అక్రమ మైనింగ్ , కలప రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ , డ్రోన్ సర్వేలు , క్రమానుగత తనిఖీలు , ఆక్రమణలకు సంబంధించిన ఆధారాల సేకరణ అనునిత్యం సేకరించి తగు చర్యలు తీసుకోవాలి. ఇటువంటి ఘటనలపై సమాచారం అందిన వెంటనే పోలీసు శాఖ , అటవీశాఖ అధికారులు సంయుక్తంగా స్పందించి చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ మాట్లాడుతూ అటవీ భూములను రక్షించడం ప్రతి ప్రభుత్వ శాఖతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అటవీ భూముల సరిహద్దుల గుర్తింపు, కేసుల నమోదు, కోర్టు వ్యవహారాల్లో సమన్వయం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సమావేశంలో ఈ క్రింది అంశాలపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు:

1) అటవీ భూములపై ఉన్న ఆక్రమణలను గుర్తించి దశలవారీగా తొలగించేందుకు సంయుక్త కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం.

2) ఆక్రమణలు, అక్రమ చెట్ల నరికివేత, కలప అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం.

3) పోలీసు శాఖ మరియు అటవీశాఖల మధ్య సమాచార మార్పిడిని వేగవంతం చేసి తక్షణ స్పందన వ్యవస్థను బలోపేతం చేయడం.

4) అవసరమైన ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం.

5) అటవీ భూముల రక్షణలో డ్రోన్లు, జీపీఎస్ మ్యాపింగ్, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం.

6) చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం.

7) ప్రజల్లో అటవీ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సహకారాన్ని పెంపొందించడం.

8) సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టి కొత్త ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడం.

సమావేశం అనంతరం రెండు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అటవీ భూములను సంపూర్ణంగా రక్షించేందుకు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

ఈ సమావేశం లో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్ , ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ చంద్ర శేఖర్ రావు , నిజామాబాద్,ఆర్మూర్ , బోధన్ ఏసీపీలు ప్రకాష్ యాదవ్ ,వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్ ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ మరియు పోలీసు శాఖ నుండి సిఐలు , ఎస్సైలు మరియు ఫారెస్ట్ శాఖ నుండి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



# మల్కాజిగిరిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు

మల్కాజిగిరి,ఆగస్టు06,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా, ఉద్యమానికి ఊపిరి.తెలంగాణ సిద్ధాంతానికి మార్గదర్శి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం,తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధం పరశురాం రెడ్డి,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, ఉపేందర్, నర్సింగ్,సిద్ధిరాములు, కృష్ణ గౌడ్,కాటం రాజు, ఉస్మాన్,బాబు పటేల్, చంద్రమౌళి,కరీం, సైదులు,అమినుద్దీన్, చిన్న యాదవ్,రాము యాదవ్,హేమంత్ పటేల్,సిక్క ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్,శివ గౌడ్, ఫరీద్, ఎస్.నర్సింగ్ రావు,రాజు, శ్రీకాంత్ యాదవ్,కిరణ్,అనిల్, సందీప్,బాల కృష్ణ,కిట్టు, నర్సింగ్ రావు,శ్రీధర్, శ్రీకాంత్,మారుతి, రవీందర్, నాగేష్, లక్ష్మణ్, ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## తెలంగాణరాష్ట్ర ప్రచార మిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)

ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అన్నారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లోని 28వార్డ్ లో శివ సాయి నగర్ కాలనిలో అధ్యక్షులు పప్పు శామ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కాలనీ సమస్యలను టీపీసీసీ కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి కి తెలిపారు.స్థానిక సమస్యలపై గోపాల్ రెడ్డి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు లేని కాలనీగా మారుస్తానను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మలా రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ చరణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ప్రెసిడెంట్ అకిటి దిక్షిత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవాత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ,మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ వరి కుప్పల శివ గడివేముల కృష్ణ,మట్ట సత్యనారాయణ, రవి గుడేటి నర్సింహా,దేరింగుల వంశీ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా ఇంచార్జి కలెక్టర్‌గా భవేష్ మిశ్రా బాధ్యతల స్వీకరణ

## అధికారులతో తొలి సమీక్షా సమావేశం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 06:

నిజామాబాద్ జిల్లా నూతన ఇంచార్జి కలెక్టర్‌గా భవేష్ మిశ్రా (IAS) గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌కు ఉదయం



10:45 గంటల ప్రాంతంలో చేరుకున్న ఆయనకు అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి (DRO) గీత మరియు ఇతర ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు.

కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉన్న తన చాంబర్‌కు చేరుకున్న భవేష్ మిశ్రా, తదనంతరం అధికారికంగా బాధ్యతల స్వీకరణ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు నూతన ఇంచార్జి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

శాఖల పనితీరుపై తొలి సమీక్ష బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇంచార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా రంగంలోకి దిగారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల ముఖ్య అధికారులతో ఆయన అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సేవల్లో ఎలాంటి జాప్యం జరగకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను ప్రగతి పథంలో నడపాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు.

# ఆర్మూర్ వద్ద దొరికిన కమ్మర్‌పల్లి బాలుడు

## : గంటల వ్యవధిలోనే ఛేదించిన పోలీసులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 06:

ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయిన ఒక బాలుడి ఉదంతాన్ని కమ్మర్‌పల్లి పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే సుఖాంతం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన టేకు సతీష్



కుమారుడు ప్రసాద్ (15) గురువారం ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇల్లు వదిలి వెళ్లాడు. బాలుడు ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సత్వర దర్యాప్తు -- సీసీటీవీల పరిశీలన ఫిర్యాదుపై ఎస్సై సిహెచ్. సతీష్ తక్షణమే స్పందించారు. కానిస్టేబుళ్లు నరేష్, దినేష్, హరీష్‌లతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలోని పరిసర ప్రాంతాల సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను నిశితంగా పరిశీలించి బాలుడి కదలికలను గుర్తించారు. ఆర్మూర్‌లో గుర్తింపు సాంకేతిక ఆధారాల సాయంతో దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు, బాలుడు ఆర్మూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్నట్లు కనిపెట్టారు. వెంటనే అక్కడికి చేరుకుని బాలుడిని సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన కొద్ది గంటల్లోనే స్పందించి, తమ బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చిన ఎస్సై సతీష్ మరియు కానిస్టేబుళ్ల సమర్థతను తల్లిదండ్రులు కొనియాడారు. పోలీసుల అప్రమత్తతకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోళ్ల పడకల్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ

మహేశ్వరం, ఆగస్టు 06, ( ప్రజా కలం )

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామ అభివృద్ధి



కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ కోరారు. సందర్భంగా నందిగామ నరసింహ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో మంత్రి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అందులో భాగంగా మా గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడంలో బాగా మంత్రిని కలిసి తమ సమస్యలు వివరించడం జరిగిందని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని నందిగామ నర్సింహా తెలిపారు.



## సర్పంచ్ నాగరాజు అధ్యక్షతన జిపీ పాలకవర్గ సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని శివాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె నాగరాజు అధ్యక్షతన గురువారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల ఏర్పాటుతో పాటు పారిశుద్ధ్య పనులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు అంశాలపై తీర్మానం చేసినట్లు సర్పంచ్ నాగరాజు తెలిపారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ శివ్వా పూర్ లో సర్పంచ్ పల్లె నాగరాజు నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగంగా ముందు కొనసాగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు సహకారం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే నర్సింలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా గద్దరన్న 3వ వర్ధంతి స్మారక సభ:

### పాల్గొన్న నిజామాబాద్ జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 06:

ప్రజా యుద్ధనౌక, అమరజీవి గద్దరన్న 3వ వర్ధంతి స్మారక సభ గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా అత్యంత ఘనంగా జరిగింది. "గద్దర్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంస్మరణ సభకు వివిధ జిల్లాల నుంచి ప్రజా సంఘాల నాయకులు,



కళాకారులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మరి ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం (ఏవైఎస్) ప్రతినిధుల బృందం హైదరాబాద్ ప్రత్యేకంగా వెళ్ళి హాజరై గద్దరన్నకు ఘన నివాళులర్పించింది. అనంతరం గద్దర్ ఫౌండేషన్ ప్రతినిధి సూర్యం గారిని తమ జిల్లా టీమ్ మర్యాదపూర్వకంగా కలుసుకుంది. సామాజిక మార్పు కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం గద్దరన్న చూపిన బాటలోనే ఏవైఎస్ నిరంతరం శ్రమిస్తుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గద్దరన్న ఆశయాలను, ఆయన విప్లవ గీతాల స్ఫూర్తిని గ్రామ గ్రామానికి తీసుకెళ్తామని సంఘం ప్రతినిధులు ఈ సభ వేదికగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సంస్మరణ సభలో అంబేడ్కర్ మనవడు ప్రకాష్ అంబేడ్కర్‌తో పాటు పలువురు ముఖ్య అతిథులు పాల్గొని ప్రసంగించారు. గద్దరన్న పాడిన పాటలు, చేసిన పోరాటాలు సమాజంలో ఎప్పటికీ సజీవంగా ఉంటాయని పలువురు వక్తలు కొనియాడారు. సభకు హాజరైన నిజామాబాద్ జిల్లా ఏ.వై.ఎస్ అధ్యక్షులు దొన్కంటి లింగం, కాపు బోజన్న, తిరుపతి నాయి, అంగులి మాలజీ బృందాన్ని, వారి సామాజిక చైతన్యాన్ని సభ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

## తీజ్ పండుగ సందర్భంగా గిరిజన ఆడపిల్లలకు అద్దాల డ్రెస్సులు పంపిణీ చేయాలి..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా కలం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలకు ఆయా వర్గాలకు బట్టలు పంపిణీ చేస్తున్నట్టే, హర్యాలి తీజ్ సందర్భంగా లంబాడీ ఆడపిల్లలకు వేషధారణ కోసం అద్దాల డ్రెస్సులు పంపిణీ చేయాలని బంజారా ప్రేమ్ టీవీ ఫౌండర్ & చెర్మన్ ప్రేమ్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. శ్రావణ మాసం మొదటి శుక్ల పక్ష శుక్రవారం చాందిని రాత్ గోధుమలు నానబెట్టి శనివారం బుట్టల్లో వేసిన డాక్లో గుడిసె మీద పెట్టాలని, దీనిని తీజ్ బోయెరో అంటారు. ఆ తరువాత వచ్చే ఆదివారం కడవ్ తీజ్ నిర్వహిస్తారు. ఆ రోజు మర్యామ భవానికి, సేవాలాల్ మహారాజుకు నైవేద్యం సమర్పించి, తండా పెద్దల ఆధ్వర్యంలో భోగ్ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ రోజు నుంచి 9 రోజుల తీజ్ నిమజ్జనం కార్యక్రమం ప్రారంభమవుతుంది.



నిమజ్జనం రోజున ఆడపడుచులతో సాక్షాత్తు మర్యామ భవానిని దర్శించి, అన్నదమ్ములు అక్క చెల్లెళ్ల కాళ్లు కడిగి వారి ఆశీర్వాదం తీసుకుంటారు. వివాహం కాని గోర్ బంజారా యువతులు 9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగ ఇది. తెలంగాణలో లంబాడీలు అధికంగా ఉండటంతో ప్రభుత్వం తీజ్‌ను అధికారికంగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఆగస్టు 24 న సెలవు ప్రకటించాలని అలాగే 2027 రాష్ట్ర స్థాయి క్యాలెండర్‌లో సెలవుల జాబితాలో చేర్చాలన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 12న అమావాస్య ఉండటంతో, ఆ తరువాత వచ్చే ఆగస్టు 15 శనివారం తీజ్ బోయెరో ఉత్సవాన్ని నిర్వహించాలని, కొన్ని ప్రాంతాల్లో "చుటో కడావ్" జరుపుకునే వారు ఆగస్టు 23 ఆదివారం చేసుకోవాలని ప్రేమ్ సింగ్ సూచించారు.

# విద్యానగర్ లో 1/70 చట్టాన్ని అమలు చేయాలి

### - ఏజెన్సీలో గిరిజన స్వపరిపాలనకు తూట్లు

### - ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:
ఆగస్టు 06: (ప్రజా కలం న్యూస్)

గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం రూపొందించిన పంచాయతీ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ చట్టం 1996 మరియు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్ రెగ్యులేషన్ 1/70 చట్టం రెండూ నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. ఈ చట్టాలను గాలికి వదిలేసి స్థానిక అధికారులు మరియు రాజకీయ నాయకుల అండతో గిరిజనేతరులు కోట్ల రూపాయల విలువైన వాణిజ్య భవనాలను, బహుళ అంతస్తుల నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీలో ఈ అక్రమ నిర్మాణాలు అత్యధికంగా జరుగుతున్నాయి. విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా మూడు,నాలుగు నుంచి ఐదు అంతస్తులతో కూడిన వాణిజ్య భవనాలు శరవేగంగా నిర్మాణంలో ఉన్నాయి.ఒక్కొక్క భవనం విలువ కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఈ భవనాల్లో ప్రైవేట్ హాస్పిటళ్ళు, హోటళ్ళు,కార్ మరియు ట్రాక్టర్ షోరూములు, వాణిజ్య కాంప్లెక్సులు,ప్రైవేట్ కాలేజీలు ఏర్పాటు అవుతున్నాయి.కానీ ఈ భారీ నిర్మాణాలకు సంబంధించి ఒక్క గ్రామసభలో కూడా ఎలాంటి తీర్మానం చేయలేదు. పంచాయతీ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ చట్టం 1996 స్పష్టంగా పేర్కొంటోంది. ఏజెన్సీ ప్రాంతంలోని ఏ గ్రామంలోనైనా భూమి, మట్టి,ఇసుక,మద్యం, మైనింగ్ మరియు ఏ రకమైన వాణిజ్య నిర్మాణం చేపట్టాలన్నా అంతకు ముందు గ్రామసభ ఆమోదం తప్పనిసరిగా ఉండాలి.కానీ విద్యానగర్ కాలనీలో ఈ ప్రాథమిక నిబంధనను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు.

అనుమతులు ఎవరిచ్చారు, ఎవరి సంతకాలతో ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అనే విషయంలో పూర్తి అయోమయం నెలకొంది. ఇలా గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన స్వపరిపాలన హక్కును స్థానిక పంచాయతీ అధికారులు నేరుగా కాలరాస్తున్నారు. 1/70 రెగ్యులేషన్ ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరులు భూమిని కొనుగోలు చేయడం, విక్రయించడం,లీజుకు తీసుకోవడం మరియు వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.కానీ ఇక్కడ కొత్త పద్ధతిలో ఇప్పటి మోసాలు జరుగుతున్నాయి. ఈ అక్రమాలపై గత ఒక సంవత్సర కాలంగా గిరిజన సంఘాలు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి,జిల్లా కలెక్టర్ మరియు స్థానిక మండల రెవెన్యూ అధికారికి వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదులతో పాటు ఫోటోల ఆధారాలను కూడా సమర్పించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క చర్య కూడా తీసుకోలేదు.అధికారులు ఫైల్ విచారణలో ఉందని చెప్పి కాలయాపన చేస్తున్నారు.

ఏజెన్సీలో సంపూర్ణ హక్కు గిరిజనులకు చెందాలి

భారతీయ గోర్ బంజారా పోరాట సమితి అధ్యక్షుడు

బానోత్ దుర్గాప్రసాద్ నాయక్

ఏజెన్సీలో సంపూర్ణ హక్కు గిరిజనులకు చెందాలి.అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో ఒక సామాన్యుడు లేదా మధ్యతరగతి కుటుంబం చిన్న ఇంటిని నిర్మించుకోవాలంటే గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ పది సార్లు తిరగాల్సి వస్తుందని,అన్ని రకాల అనుమతులు తీసుకున్న తరువాతే నిర్మించాలని కఠినంగా వ్యవహరిస్తారు. కానీ గిరిజనేతరులు మాత్రం గ్రామసభ తీర్మానం లేకుండా,ఎలాంటి చట్టపరమైన అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని ఆరోపించారు.వారికి చట్టాలతో ఎలాంటి సంబంధం లేకుండా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని,ఇదేనా గిరిజన రాజ్యం అని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఏజెన్సీ ప్రాంతం మొత్తం గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈరోజు వాణిజ్య భవనాలు, రేపు రెసిడెన్షియల్ లేఔట్లు, ఆ తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరిస్తుంది. దీనివల్ల గిరిజనులు తమ సొంత గడ్డపైనే అల్పసంఖ్యాకులుగా మారే ప్రమాదం ఉంది. గిరిజనుల సంస్కృతి,ఆచారాలు,భాష అన్నీ దెబ్బతింటాయి. రాజ్యాంగం ఇచ్చిన రక్షణలు అమలు కాకపోతే గిరిజనులు ఎవరిని నమ్మి బతకాలనే ప్రశ్న తలెత్తుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ పీఓ వెంటనే స్పందించి విద్యానగర్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలి. మరియు అనుమతులు లేని బహుళ అంతస్తుల భవనాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. 1/70 మరియు పీసా చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇకపై ఏజెన్సీ ప్రాంతంలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా తప్పనిసరిగా గ్రామసభ ఆమోదం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# చేనేత వస్త్రాలు ధరించండి



### నేతన్నను ఆదరించండి...
### వియర్ హ్యాండ్లూమ్..బీ హ్యాండ్సమ్
### ఈ నెల ఏడున జాతీయ చేనేత దినోత్సవం
### మూడు దశాబ్దాలుగా చేనేత వస్త్రాలు ధరిస్తున్న మాచన

హైదరాబాద్,
ఆగస్టు 06 (ప్రజా కలం ప్రతినిధి)

ఓ వ్యక్తి తన డ్రెస్సింగ్ విషయంలో..కేవలం చేనేత దుస్తులను మాత్రమే ఎంచుకుంటాడు.వేరే ఏ వస్త్రాలను ధరించడు అంటే అంత సులువుగా నమ్మ బుద్ధి కాదు.మాచన రఘునందన్..పౌర సరఫరాల శాఖ లో ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసీల్దార్.ఈ అధికారి ప్రత్యేకత ఏమిటి అంటారా.. మూడు దశాబ్దాలు గా చేనేత వస్త్రాల మాత్రమే ధరించడమే గాక ..చేనేత రంగానికి చేతనైనంత చేయూతనిస్తున్నారు.చేనేత వస్త్ర ప్రియుడు గా మాచన రఘునందన్ పేరు పొందారు.డియర్ సార్..ప్లీ..జ్ వియర్ హ్యాండ్లూమ్.వియర్ హ్యాండ్లూమ్.. బీ హ్యాండ్సమ్ అని చెబుతూ.. చేనేత వస్త్ర ధారణ పై మక్కువ కలిగేలా చేస్తున్నారు.చేనేత వస్త్ర ప్రియుడిగానే గాక, చేనేత రంగ ప్రోత్సాహకుడిగా తన ఉనికిని చాటుకుంటున్నారు.వ్యక్తి వృత్తి రీత్యా అటు ప్రజా సేవకుడిగా పని చేస్తూనే ప్రవృత్తి గా చేనేత కు చేతనైనంత చేయూతనిస్తున్నారు.చేనేత వస్త్రాల ను ధరించండి.. నేతన్నను ఆదరించండి. అంటూ అన్ని వర్గాల వారు విధిగా హ్యాండ్లూమ్ బట్టలు మాత్రమే వాడేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. చేనేతకూ ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రచారం చేస్తూ నేతన్నల బాగుకు, సాయం చేసే మంచి మనసున్న మనిషిగా దిల్ దార్ డిప్యూటీ తహసీల్దార్ గా..సంఘ సేవ చేస్తున్నారు.సన్నిహితులు, బంధువులు, మిత్రులందరికీ చేనేత వస్త్ర విశిష్టతను



వివరిస్తూ..వారిచేత చేనేత ఉత్పత్తులనే వాడేలా చేస్తున్నారు మాచన రఘునందన్. సాధ్యమైనంత మట్టుకు అందరు చేనేత వస్త్రాలను వినియోగించేలా చేస్త...హ్యాండ్లూమ్ కు తన జీవితంలో అంత్యంత ప్రాధాన్యత నివ్వడంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్,చదువుకునే రోజులనుంచే చేనేత వస్త్రాల వాడకం ఆరంభించి నట్లు వెల్లడించారు. వివాహ సమయంలో చేనేత వస్త్రాలను విధిగా వాడేలా నియమం తీసుకురావాలని ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేశారు.

నిత్యజీవితంలో చేనేత...

హ్యాండ్లూమ్ వస్త్ర వినియోగ ఉపయోగాలను సందర్భానుసారంగా జనబాహుళ్యానికి తెలిసేలా తన దైనందిన జీవితంలో చేనేత వస్త్రాలను ధరిస్తున్నారు. చేతిరుమాలు, తువ్వాలు, లుంగీలు,ఇలా ప్రతీ వస్త్ర ధారణకు చేనేత నే వాడుతున్నారు. ఉన్నతాధికారులను చేనేత తువ్వా ళ్లతో సత్కరిస్తారు.

ఆదరణ పలకరింపు...

వియర్ హ్యాండ్లూమ్ అంటూ కరచాలనం చేస్తూ పలకరిస్తూ..తన ప్రత్యేకతను చాటుతున్నారు. చేనేత వస్త్రాలనే విధిగా ధరిస్తున్నారు. కుటుంబ సభ్యులు సైతం చేనేత వస్త్రాలు ధరించేలా ప్రోత్సాహిస్తున్నారు. ఇంట్లోని దుప్పట్లు, వివిధ రకాల వస్త్రాలంకరణ కోసం చేనేతనే ఉపయోగిస్తున్నారు.పుట్టినరోజు,వివాహదినోత్సవాలకు కానుకలుగా చేనేత ఉత్పత్తులనే అలంకార వస్తువులుగా ప్రత్యేకంగా తయారు చేయించి ప్రదానం చేస్తున్నారు.

సన్మానాలు, సత్కారాలకు శాలువాల బదులు కేవలం చేనేత తువ్వాళ్లను మాత్రమె వినియోగించాలని సూచిస్తున్నారు. హ్యాండ్లూమ్ ను ఆదరిస్తే..ఒక నేత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకున్నట్లేనని విషదీకరించారు.అన్నం పెట్టే రైతన్న తర్వాత నేతన్ననే అని ఆయన స్పష్టం చేశారు.చేనేత వస్త్రాల ఆధారణ కోసం ప్రభుత్వ ఉద్యోగులకు రుణ సదుపాయం ఉన్న విషయాన్ని గుర్తుచేస్తూ తన సహోద్యోగులను హ్యాండ్లూమ్ వస్త్రాల కొనుగోళ్లకై ప్రోత్సహి స్తున్నారు. చేనేత విశిష్టత,ప్రత్యేకత తగిన ప్రాధాన్యత తో వివరించే "మాచన" మాటలతో ఎందరో చేనేతను అదరిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా చిలువేరు రాజమల్లారెడ్డి

బొమ్మలరామారం, ఆగస్టు 06 (ప్రజా కలం)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, నెలకు 30,000 వేల రూపాయల పెన్షన్, 25 లక్షల వరకు హెల్త్ కార్డు, తెలంగాణ ఉద్యమకారుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు పోరాటం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ అన్నారు గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మలిదశ ఉద్యమంలో 2009 సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి అన్నివర్గాలను సబ్బండ జాతులను ఏకం చేసినందున మరియు సీమాంధ్ర పార్టీల కుయుక్తులను,కుట్రలను చేధించి యువతను ఉద్యమం వైపు నడిపించిన మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ఉద్యమ నేత చిలువేరు రాజమల్లారెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా,జిల్లా సహాయ కార్యదర్శిగా సానాల చంద్రమౌళి ను పూస శ్రీనివాస్ ప్రకటించారు ఈ సందర్భంగా పూస శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలు, డిమాండ్లు ప్రభుత్వానికి తెలిపి,పరిష్కారం కోసం కృషిచేస్తున్నాము అని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చీర సత్యనారాయణ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలోగోని వెంకటేష్ గౌడ్ , బీజేపీ సీనియర్ నాయకులు రంగా రామాగౌడ్,సీపీఐ మండల కార్యదర్శి అన్నెబోయిన వెంకటేష్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలట్,సింగిల్ విండో చైర్మన్ సింగిర్తి మల్లేష్ , ఆత్మకమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్,మండల సర్పంచ్ , ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు దాసరి సూర్యప్రకాష్ రెడ్డి, మైలారం సుదర్శన్ నాయకులు కట్టా శ్రీకాంత్ ,శ్రీరాములు నాయక్ , మన్నె శ్రీధర్,మర్రి కృష్ణారెడ్డి , మర్రి భగవంత రెడ్డి,సోలిపేట సర్పంచ్ పావని ఇంద్రసేనా రెడ్డి, ఎర్వ హేమంత్ రెడ్డి, బోనంకూర మల్లేష్,సుదర్శన్, పూదూరి ఆంజనేయులు, మాందాల రామకృష్ణ ,జూపల్లి శ్రీకాంత్,పల్లె కృష్ణగౌడ్,ఊట్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు .....

## ప్రజాసమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వాలు గద్దె దిగాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర పిలుపు.




ప్రజాకలం /జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

భారతదేశ వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడు తున్నారని ఆ సమస్యలను కేంద్ర ప్రభుత్వం తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందున కేంద్రంలో ప్రభుత్వ మార్పును కోరుతూ సిపిఐ ప్రచార యాత్రలను నేడు కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్టలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసు రత్నలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి నిత్యవసర వస్తువుల ధరల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అంతర్జాతీయంగా చమురుదరలు తగ్గినప్పటికీ ఇక్కడ చమర ధరలు తగ్గించకుండా పేద ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపుతున్నారని, అలాగే సంవత్సరానికి రెండు కోట్లు ఉ ద్యోగం కల్పిస్తామని హామీలు ఇచ్చి ఉన్న ఉద్యోగాలను తొలగించి ప్రభుత్వ రంగ సంస్థలను మూసేశారని విమర్శించారు. ప్రజా సమస్యల కోసం పోరాడే వారిని ప్రశ్నిస్తున్న వారిని ద్రోహులుగా చిత్రీకరించడం తప్పించి ప్రజలకు సమస్యలను ఎక్కడా పరిష్కరించట్లేదని ఎక్కడైనా తిరుగుబాటు వస్తే అక్కడ మతం, దేవుడు పేరుతోటి రాజకీయం తప్పిస్తే ప్రజలకు అవసరమైనటువంటి వాటిని తీర్చలేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే 15 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి 15 లక్షల మాటేమో గానీ ప్రజల దగ్గర నుంచి టాక్స్ ల పేరుతో ప్రతి వ్యక్తి దగ్గర సంవత్సరానికి సుమారు ఒక లక్ష వసూలు చేస్తున్నారని దానివల్ల ఇప్పటికే బిజెపి ప్రభుత్వానికి ప్రజలే 15 లక్షలు కట్టినట్లు కనిపిస్తుందని అయినప్పటికీ ప్రజల కోసం పనిచేయకుండా గత 70 సంవత్సరాల నుంచి లేని అప్పును బిజెపి ప్రభుత్వం వచ్చినంక 100 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను మోసం చేసింది అని అన్నారు. బిజెపి ప్రభుత్వంలో కేవలం ఆదాని, అంబానీ లాంటి వ్యాపారవేత్తలే లాభపడ్డారు తప్పిస్తే ప్రజలు మాత్రం నష్టపోయారని అన్నారు. అందుకే దేశంలో మార్పు రావాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జగద్గిరిగుట్ట సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభమై దేవమ్మ బస్తి బీరప్ప నగర్ లో ప్రచారం నిర్వహించి ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు యువజన నాయకులు కీర్తి, శ్రీకాంత్, వంశీ సిపిఐ నాయకులు నరసయ్య, బక్కరి మల్లేష్, శ్రీనివాస్ చారి, నగేష్ చారి, బాల నర్సయ్య, సాగర్, దీప,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లగారి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### - పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ..

బీబీనగర్ ఆగస్టు 6 ప్రజాకలం:ఆర్య వైశ్య మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని,బిఆర్ఎస్ నాయకులు,అభిమానులు బీబీనగర్ మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు,సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



బీబీనగర్ పట్టణ కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,మల్లగారి శ్రీనివాస్ ఆయురారోగ్యాలు,ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు,నూతన వస్త్రాలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మహదేవ్ పూర్ గ్రామంలోని అక్కన్న-- మాదన్న (వేణుగోపాల స్వామి) దేవాలయంలో ప్రత్యేక అర్చనలు,పూజలు నిర్వహించారు. కొండమడుగు గ్రామంలోని శ్రీ మంగళ్ల మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మల్లగారి శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,వివిధ గ్రామాల ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు,కార్యకర్తలు,అభిమానులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘన నివాళి

శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: ఆగస్టు 6 ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నేడు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్




కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# ఎల్లారెడ్డి వైపు ఏనుగు చూపు ?

### - బీఆర్ఎస్ లో చేరుతారంటూ స్థానికంగా ప్రచారం
### - అదేం లేదని కొట్టి పారేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్చార్జ్ జాజాల వర్గీయులు
### - వచ్చే ఎన్నికల్లో గెలిచేది తమ నేతేనని సురేందర్ వర్గీయుల ధీమా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా కలం :

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గా కొనసాగుతున్నారు. అయితే గత కొన్ని నెలలుగా అటు సోషల్ మీడియా, ఇటు వార్త ప్రసారమాధ్యమాల్లో ఆయన త్వరలోనే బీఆర్ఎస్ లో చేరి ఎల్లారెడ్డి నుంచి పోటీ చేస్తారని ప్రచారం కొనసాగుతోంది. అయితే ఈ విషయంలో ఇటు ఏనుగు రవీందర్ రెడ్డి నుండి గాని అటు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నుండి గాని ఎలాంటి సంకేతాలు లేకపోవడంతో ఇది వట్టి ఊహాగానాలేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉన్న పలువురు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరులు అభిమానులు మాత్రం ఆయన కచ్చితంగా త్వరలోనే ఎల్లారెడ్డి కి వస్తారని బిఆర్ఎస్ నుండి పోటీ చేస్తారని గట్టిగా విశ్వసిస్తున్నారు.

ఏనుగు రాజకీయ ప్రస్థానం ఒకసారి పరిశీలిద్దాం...

ఏనుగు రవీందర్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (ప్రస్తుత కామారెడ్డి జిల్లా) రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన తన రాజకీయ ప్రయాణాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీతో ప్రారంభించారు. ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి వరుసగా 2004, 2009, 2010 (ఉప ఎన్నిక), 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) తరపున నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం 2021లో ఆయన హుజురాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి టీఆర్ఎస్ పార్టీని వీడి, భారతీయ జనతా పార్టీ (బీజీపీ) లో చేరారు. ఆ తర్వాత 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై బాన్సువాడలో పోటీ చేసి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు.



రాజకీయ వర్గాల్లో, మీడియా కథనాల్లో జోరుగా ఏనుగు పార్టీ మార్పు ప్రచారం

గత కొన్ని రోజులుగా రాజకీయ వర్గాల్లో కొనసాగుతున్న, మీడియా కథనాలలో వస్తున్న సమాచారం ప్రకారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నట్లు, తన పాత నియోజకవర్గమైన ఎల్లారెడ్డి నుండి పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల ప్రముఖ వార్తా ఛానళ్ల రాజ్ న్యూస్ విశ్లేషణల ప్రకారం, ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి తన సొంత గూడైన బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు గ్రౌండ్ క్లియర్ చేసుకుంటున్నట్లు సంకేతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) తరపున 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు ఆ నియోజకవర్గంలో గట్టి పట్టుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరపున బాన్సువాడ నుండి పోటీ చేసి ఓడిపోవడంతో, తిరిగి తన పాత నియోజకవర్గమైన ఎల్లారెడ్డి నుండే బీఆర్ఎస్ తరపున యాక్టివ్ అవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్‌లోకి ఆయన పునరాగమనం, ఎల్లారెడ్డి టికెట్ హామీపై ఆయన లేదా బీఆర్ఎస్ అధిష్టానం నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

పార్టీ మారే ఊహాగానాలకు బలమైన కారణాలు

బాన్సువాడ ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ స్పీకర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వచ్చారు. దీంతో అప్పటినుండి బాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డికి, పోచారానికి మధ్య సరైన సమ్మతి కుదరడం లేదు. బాన్సువాడలో ప్రాధాన్యత తగ్గడంతో ఆయన తిరిగి తన పాత నియోజకవర్గమైన ఎల్లారెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్కడ బీఆర్ఎస్ తరపున యాక్టివ్ అయి, మళ్లీ పోటీ చేయాలనే యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ఇప్పటికే బీఆర్ఎస్ ముఖ్య నేతలతో అంతర్గత చర్చలు జరిపారని, కారు ఎక్కేందుకు గ్రౌండ్ క్లియర్ చేసుకుంటున్నారని నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతోంది.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జాజాలనే పోటీ చేసి తప్పక గెలుస్తారు : సురేందర్ వర్గీయుల ధీమా

ఇది ఇలా ఉండగా ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వర్గీయులు మాత్రం ఏనుగు రవీందర్ రెడ్డి ఎల్లారెడ్డి బీఆర్ఎస్ లోకి వస్తున్నాడనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేస్తున్నారు. తమ నేత సురేందర్ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాడుతూ ముందుకు కొనసాగుతున్నాడని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనే బిఆర్ఎస్ టికెట్ పై పోటీ చేయడమే కాక భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ రాజకీయాల్లో సమీకరణాలు ఎప్పటికప్పుడు వేగంగా మారుతుంటాయి.

మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి నిజంగానే కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి వస్తారా లేదా అనేది పూర్తిగా ఆయన అనుచరులతో నిర్వహించే అధికారిక సమావేశం, ప్రెస్ మీట్ తర్వాతే స్పష్టత వస్తుంది. అప్పటివరకు వేచి చూడక తప్పదు.

## బొమ్మలరామారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

### ఇబ్బందుల్లో రిజిస్ట్రేషన్ దారులు

### ఎలాంటి చర్యలకు ఆదేశాలు జారీ చేయని జిల్లా కలెక్టర్

బొమ్మలరామారం ఆగస్టు 06 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో గత పది రోజులుగా స్లాట్ లు బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్లకు ఎదురుచూడాల్సి వస్తుందని రిజిస్ట్రేషన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జూలై నెల చివరి వారంలో తాహసిల్దారుగా విధులు నిర్వహించిన పి. శ్రీనివాసరావు ఆరోగ్యం బాగా లేకపోవడంతో విధులకు హాజరు కాకపోవడం మరియు పదవి విరమణ చేయడంతో మండలానికి నూతన తహసిల్దారును జిల్లా అధికారులు నియమించకపోవడంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరగలేదు మండలంలో ఇంత జరుగుతున్న కూడా జిల్లా,మండలాధికారులు కాలయాపన చేస్తున్నారని రిజిస్ట్రేషన్ దారులు వాపోతున్నారు పెళ్లిళ్లకు,ఇతర కార్యక్రమాలకు అప్పులు తీసుకొని వాటిని తీర్చడానికి భూమి అమ్మి అప్పు కడదామని స్లాట్ బుక్ చేసుకుంటే ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో అప్పులు ఇచ్చిన వారు ఇబ్బందులు పెడుతున్నారని రిజిస్ట్రేషన్ దారులు వాపోతున్నారు మండలంలో దాదాపుగా 80 వరకు రిజిస్ట్రేషన్లు ఉన్నాయని సమాచారం. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ధరణి ఆపరేటర్లు అందుబాటులో లేకపోవడం, మండలంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాహసిల్దార్ కు ఇన్చార్జి తాహసిల్దారుగా అదనపు బాధ్యతలు ఇచ్చి మూడు రోజులు అవుతున్న మండలంలో రిజిస్ట్రేషన్లు జరగడం లేదు ఇంత జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సాఫీగా కొనసాగేందుకు జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ దారులు కోరుతున్నారు



## న్యూజెర్సీలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

# ఎన్. రాంచందర్ రావుకు ఘన స్వాగతం



న్యూజెర్సీ, ఆగస్టు 6 (ప్రజా కలం న్యూస్): అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలోని ఫోర్డ్స్‌లో ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ (OFBJP-USA) ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సత్కారార్థం రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో ఘనంగా "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం నిర్వహించారు. అమెరికాలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది ప్రవాస భారతీయులు (NRIs), బీజేపీ కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, సామాజిక ప్రముఖులు పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సుశాసనం, జాతీయ భద్రత, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో బలమైన భారతదేశ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. గత దశాబ్దంలో భారత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సాధించిన పురోగతి దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు.

ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలు కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. అలాగే ఆర్టికల్-370 రద్దు, అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రక నిర్ణయాలను ప్రస్తావిస్తూ, ప్రపంచవ్యాప్తంగా భారతీయుల గౌరవం పెరిగిందని అన్నారు.

తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఖజాంచి డి. వాసుదేవరావు మాట్లాడుతూ, ఎన్. రాంచందర్ రావు నిజాయితీ, నిబద్ధత, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. రాబోయే జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల కోసం తెలంగాణ బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా సిద్ధమవుతున్నాయని తెలిపారు.

తెలంగాణ బీజేపీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ ఎస్. సైదిరెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులు ప్రధాని మోదీ నాయకత్వంపై విశ్వాసం ఉంచారని, విదేశాల్లో భారతీయుల గౌరవం మరింత పెరిగిందన్నారు. OFBJP-USA అధ్యక్షుడు డా. అడపా ప్రసాద్ మాట్లాడుతూ, అమెరికాలో ప్రజా చైతన్య కార్యక్రమాలతో పాటు భారతదేశంలో వివిధ సేవా కార్యక్రమాల ద్వారా సంస్థ బీజేపీకి నిరంతర మద్దతు అందిస్తోందని తెలిపారు.
OFBJP-USA తెలంగాణ కన్వీనర్ విలాస్ రెడ్డి జంబులా మాట్లాడుతూ, అమెరికాలోని భారతీయులు దేశభక్తి భావంతో బీజేపీకి అండగా నిలుస్తూ, వికసిత భారత్ లక్ష్య సాధనలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మాజీ OFBJP-USA అధ్యక్షుడు కృష్ణారెడ్డి అనుగుల మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ ప్రపంచవ్యాప్తంగా భారతీయుల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా నిలిచారని, విదేశాల్లోని భారతీయులను భారత అభివృద్ధిలో భాగస్వాములుగా మార్చారని పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన ప్రవాస భారతీయులు "వికసిత భారత్--2047" లక్ష్య సాధనకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. దేశభక్తి నినాదాల మధ్య అతిథుల సత్కారంతో కార్యక్రమం ముగియగా, అనంతరం విందు ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో జయేష్ పటేల్, ఉపేంద్ర చివుకుల, అమర్ గోస్వామి, గుంజన్ మిశ్రా, కల్పనా శుక్లా, పీయూష్ పటేల్, శరత్ వేముల, అమిత్ పాండే, రఘు రెడ్డి, రామ్ వేముల, సంతోష్ రెడ్డి, శ్రీకాంత్ తుమ్మల, దీప్ భట్, సుమా పి, సురేష్ పటేల్, శ్రీనివాస్ జి., శంకర్ రెడ్డి, నరసింహా రెడ్డి, ప్రదీప్ కట్టా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కలం కథనానికి స్పందన

అంబర్పేట్ ఆగస్టు 6(ప్రజాకలం న్యూస్)
అంబర్పేట్ లోని అలీకేఫ్ చౌరస్తాలో గత కొన్ని నెలలుగా అధికారులు ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రజా కలం దినపత్రికలో అంధకారంలో ఆలీకేఫ్ చౌరస్తా అనే శీర్షికతో ఆగస్టు 1న ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించి అధికారులు ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేసి పునరుద్ధరించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజా కలం దినపత్రికకు అభినందనలు తెలుపుతున్నారు.


ప్రజా కలం
RNI NO.TELTEL/2010/33275
PRAJA KALAM Telugu Daily
02 Aug 2026 - Page 10

అంధకారంలో అలికేఫ్ చౌరస్తా

ఫిర్యాదు చేసినా పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

అంబర్పేట్ ఆగస్టు 1(ప్రజాకలం న్యూస్)
అంబర్పేట్ నియోజకవర్గంలోని అలీకేఫ్ చౌరస్తాలో వేలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు వెలగక పోవడంతో అంధకారం అలుముకు న్నది. వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటు అధికారులు గానీ,ప్రజా ప్రతినిధులు గాని ఈ సమస్యపై స్పందించకపోవడం పట్ల స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక బస్తీ వాసుడు మహమ్మద్ హమీద్ మార్చి 27 న జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా,స్థానిక కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఉసాముద్దీన్ అనేక సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని,అధికారుల నిర్లక్ష్యం వలన అలీ కేఫ్ చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని మహమ్మద్ హుస్సాముద్దీన్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పనిచేయాలని ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు పెట్టిన అధికారుల తీరు మారకపోవడం బాధాకరమని,ఛ ఇప్పటికైనా అధికారులు స్పందించి అలీకేఫ్ చౌరస్తాలో ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని మహమ్మద్ హుస్సాముద్దీన్ కోరారు.


నాడు


నేడు



## ప్రజా సంక్షేమ సంఘం కమిటీ యూత్ అధ్యక్షులుగా జలగం శరత్ గౌడ్ ఎన్నిక...



మేడిపల్లి ఆగస్టు 6(ప్రజాకలం న్యూస్)
ప్రజా సంక్షేమ సంఘం కమిటి ఆద్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.కమిటి నూతన అధ్యక్షులుగా బిక్షపతి గౌడ్, యూత్ అధ్యక్షులుగా జలగం శరత్ గౌడ్, ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడబోయిన బాలనర్సింహ్మ, ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ నాయక్, కళ్ళెం అశోక్ గౌడ్, కోశాధికారి బాలకృష్ణగౌడ్, సంయుక్త కార్యదర్శి, సుధగాని సంతోష్ గౌడ్, సలహాదారులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.సంఘం పటిష్టత, సమస్యల సాదనకై శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## మల్కాజిగిరి లో ఆర్ యు బి ల నిర్మాణాలకు నిధులు తీసుకువస్తున్నది ఎంపీ ఈటెల

మల్కాజిగిరి,ఆగస్టు06,(ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి లో ఆర్ యు బిల నిర్మాణాలకు నిధులు తీసుకువస్తుంది స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ అని మల్కాజిగిరి బిజెపి నాయకులు తెలిపారు. దాదాపు 100 కోట్ల నిధులను ఆర్ యు బిల నిర్మాణాల కోసం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా మోడీ చిత్రపటానికి మల్కాజ్గిరిలో పాలాభిషేకాన్ని రాష్ట్ర మహిళా నాయకురాలు అంజలి దేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి అసెంబ్లీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న రైల్వే గేట్ల సమస్యను పరిష్కారం ఇచ్చేందుకు స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ ఎన్నోసార్లు కలిసి నిధులు తీసుకువచ్చిన ఘనత ఈటలకు దక్కుతుందని నిధులు ఇచ్చింది మోడీ అని తెచ్చింది ఈటల రాజేందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న,ధనలక్ష్మి,శ్రీకాంత్, మాణిక్య రెడ్డి, గోపురమణారెడ్డి,మహేష్ ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,రాకేష్ యాదవ్,నవీన్,కిరణ్, మాజీ కార్పొరేటర్ సునీత,ముఖేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నరకయాతన తప్పేదెప్పుడు..!

- చినుకు పడితే చిత్తడే... అంబేద్కర్ నగర్ చౌరస్తా మురుగు పరుగు
- డ్రైనేజీ సమస్యతో ఏడేళ్లుగా కాలనీల ప్రజలకు చుక్కలు
- వేలాది మంది రాకపోకలకు అత్యవసర సేవలకు అడ్డంకి
- అధికారులకు వినతులు.. ప్రజాప్రతినిధులకు మొరలు..
- కదలని యంత్రాంగం.....అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు







మేడ్చల్ జిల్లా/బోడుప్పల్ ఆగస్ట్ 7 (ప్రజాకలం న్యూస్)
నగరాభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నా, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చౌరస్తా మాత్రం నేటికీ డ్రైనేజీ సమస్యతో అల్లాడుతోంది. చిన్నపాటి వర్షం కురిసినా చాలు... డ్రైనేజీ పొంగిపొర్లి మురుగు నీరు రోడ్డంతా వ్యాపిస్తుంది. ప్రధాన కూడలి చెరువును తలపిస్తూ రాకపోకలు స్తంభించిపోతాయి. దేవేందర్ నగర్, రాజీవ్ నగర్, అంబేద్కర్ నగర్, గౌతమ్ నగర్, మల్లయ్య నగర్, క్వార్టర్స్ ,అంబేద్కర్ నగర్ ఫేస్3 కాలనీల ప్రజలు ప్రతిసారి ఇదే నరకయాతనను అనుభవిస్తున్నారు.
ఈ చౌరస్తా మీదుగానే వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ వర్షం కురిసిన ప్రతిసారి మురుగు నీరు రోడ్డంతా కప్పేయడంతో ద్విచక్ర వాహనదారులు జారి పడి గాయాలపాలవుతున్నారు. పాదచారులు మురుగు నీటిలోనే నడవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏడేళ్లుగా అదే కథ... మారని పరిస్థితి**

ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమవుతున్నా శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. స్థానికులు ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం శూన్యమేనని చెబుతున్నారు. తాత్కాలికంగా మురుగు తొలగించడం తప్ప సమస్య మూలాలను పరిష్కరించే చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు.

# కరాటే జాతీయ పోటీలలో తెలంగాణ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

### నేటి సమాజంలో బాలికలకు ఆత్మరక్షణ నైపుణ్యం తప్పనిసరి...

### హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్. అశోక్ కుమార్

హైద్రాబాద్ ఆగస్టు 6(ప్రజాకలం న్యూస్)
ఈ నెల 2వ తేదీన బెంగళూరులో జరిగిన 15వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణ రాష్ట్రం జివిఆర్ కరాటే అకాడమీ నుండి 24 మంది విద్యార్థులు కటా, కుమితి విభాగాల్లో పోటీలో పాల్గొన్నారు. వారిలో బాలికలు బాలురు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కటా విభాగంలో 15 బంగారు పతకాలు,9 రజత పతకాలు, కుమితి విభాగంలో 23 బంగారు పతకాలు, 1 రజత పతకాలు సాధించారు. మొత్తం 38 బంగారు పతకాలు, 10 రజత పతకాలతో ఓవరాల్ చాంపియన్షిప్ కప్‌ను కైవసం చేసుకొని రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్. అశోక్ కుమార్ జివిఆర్ కరాటే అకాడమీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు పతకాలు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు ఆత్మరక్షణ నైపుణ్యం తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, మహిళలు బాలికలు అన్ని రంగాల్లో



ముందుకు రావడానికి ఈ విధమైన శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైన విద్యార్థులు దేశానికే గర్వకారణంగా మారుతున్నారని, ఈ అవకాశాన్ని అందిస్తున్న అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్. గోపాల్ రెడ్డి కృషి ప్రశంసనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి, అకాడమీ బ్లాక్ బెల్ట్స్,కరీం, అమృతరెడ్డి, గణ సంతోషినిరెడ్డి, సుధాకర్,వెంకట్ రెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా కలం
శుక్రవారం,
ఆగస్టు 7, 2026
www. prajakalam.in
ప్రజాకలం ప్రత్యేకం

పండుగ ప్రత్యేకం

జై మహాంకాళి... జైజై మహాంకాళి

# గౌలిగూడ బోనాలు

## భక్తి.. బోనం.. తెలంగాణ ఆత్మకు ప్రతీక



### డప్పుల దరువులతో దద్దరిల్లే వీధులు.. అమ్మవారి జయజయధ్వానాలతో మార్మోగే గౌలిగూడ

ప్రజా కలం ప్రత్యేకం..

హైదరాబాద్, ఆగస్టు 06 (ప్రజా కలం ప్రతినిధి)

ఆషాఢ మాసం రాగానే హైదరాబాద్ నగరం భక్తిరసంలో మునిగిపోతుంది. "జై మహంకాళి... జై జై మహంకాళి" నినాదాలతో వీధులన్నీ మార్మోగిపోతాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ సాక్ష్యంగా నిలిచే బోనాల మహోత్సవం నగరానికి కొత్త శోభను తీసుకొస్తుంది. ఆ ఉత్సవాల్లో గౌలిగూడ బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. భక్తి, జానపద సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవం ఒకే వేదికపై ఆవిష్కృతమయ్యే మహోత్సవంగా గౌలిగూడ బోనాలు ప్రతి ఏడాది వేలాది మంది భక్తులను ఆకర్షిస్తాయి. అమ్మవారి ఆలయానికి వెళ్లే ప్రతి వీధి మామిడి తోరణాలు, వేపాకులతో సాంప్రదాయ సోయగాన్ని సంతరించుకుంటుంది. రంగవల్లులు, విద్యుద్దీపాల అలంకరణలు, పూలతో తీర్చిదిద్దిన మార్గాలు భక్తులకు ఆహ్వానం పలుకుతాయి. డప్పుల మోతలు, తీన్మార్ బృందాల సందడి, భక్తుల జయజయధ్వానాలతో గౌలిగూడ మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడుతుంది.






### ఘటం ఊరేగింపుతో ఆధ్యాత్మిక శోభ

అమ్మవారి శక్తి స్వరూపంగా భావించే ఘటాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగించడం బోనాల ప్రధాన ఘట్టం. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, డప్పుల నినాదాల మధ్య ఘటం వీధుల గుండా ప్రయాణిస్తుంటే భక్తులు కొబ్బరికాయలు కొట్టి, హారతులు ఇస్తూ అమ్మవారి ఆశీస్సులు కోరుకుంటారు. ఘటం దర్శనంతో గ్రామానికి, నగరానికి శుభం కలుగుతుందనే విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోంది.

### బోనంతో భక్తి సమర్పణ

బోనం అనేది కేవలం నైవేద్యం కాదు... అమ్మవారిపై భక్తి, విశ్వాసాలకు ప్రతీక. అన్నం, బెల్లం, పాలు లేదా పెరుగుతో సిద్ధం చేసిన బోనాన్ని పసుపు, కుంకుమ, వేపాకులు, వేపమండలతో అలంకరించి మహిళలు తలపై మోసుకుంటూ ఆలయానికి చేరుకుంటారు. సంప్రదాయ వస్త్రధారణలో, నుదుట కుంకుమ బొట్టు, చేతుల్లో గాజులు, కాళ్లకు గజ్జెలతో మహిళలు డప్పుల లయకు అడుగులు వేస్తూ వెళ్లే దృశ్యం భక్తి, సంస్కృతుల సమ్మేళనంగా కనిపిస్తుంది.



### పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ

గౌలిగూడ బోనాలంటే పోతురాజు నృత్యం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. ఒంటినిండా పసుపు, నుదుట ఎర్రటి తిలకం, కాళ్లకు గజ్జెలు, చేతిలో కొరడాతో ఉత్సాహంగా నృత్యం చేసే పోతురాజు భక్తుల్లో ఉత్సాహాన్ని నింపుతాడు. డప్పుల మోతలకు అనుగుణంగా ఆయన చేసే విన్యాసాలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.





### జానపద కళల సందడి

బోనాలు కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదు... తెలంగాణ జానపద కళల మహోత్సవం కూడా. శివసత్తుల ఆటలు, ఒగ్గు కథలు, డప్పు కళాకారుల విన్యాసాలు, తీన్మార్ నృత్యాలు, యువతీ యువకుల సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ కళారూపాలు తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెబుతాయి.



### భక్తుల రద్దీతో కిటకిటలాడే ఆలయం

గౌలిగూడ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తుల రద్దీ ప్రారంభమవుతుంది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులు కుటుంబ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతాయి.

### భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం

డప్పుల దరువులు... అమ్మవారి బోనాలు... పోతురాజు విన్యాసాలు... శివసత్తుల ఆటలు... ఘటం ఊరేగింపులు... మామిడి తోరణాలతో అలంకరించిన వీధులు... భక్తుల జయజయధ్వానాలు... ఇవన్నీ కలిసి గౌలిగూడ బోనాలను తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే మహోత్సవంగా నిలబెడుతున్నాయి. ప్రతి ఆషాఢంలో భక్తి తరంగాల మధ్య జరిగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని భావితరాలకు అందించే చిరస్మరణీయ జానపద పండుగగా కొనసాగుతోం

### తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం

బోనాలు తెలంగాణ ప్రజల భక్తి, సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన పండుగ. గౌలిగూడ బోనాలు ఈ వారసత్వాన్ని మరింత వైభవంగా ప్రతిబింబిస్తాయి. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలంతా కలిసి పాల్గొనడం ఈ పండుగ ప్రత్యేకత. నగర జీవనశైలిలోనూ తెలంగాణ మూలాలను సజీవంగా నిలబెట్టే సాంస్కృతిక వేడుకగా గౌలిగూడ బోనాలు చిరస్థాయిగా నిలిచాయి.

**ముక్కెర మహేష్**
**గౌలిగూడ , 95730 08968**



## సచివాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు





హైదరాబాద్, ఆగస్టు 06 (ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా,





పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

## మల్కాజిగిరి జయశంకర్ ఆశయాలే తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకం

మల్కాజిగిరి,ఆగస్టు06 (ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను



ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని వివేకానంద మానవసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు అన్నారు.ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం మల్కాజిగిరి నియోజకవర్గంలోని గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెం. 28లో ఉన్న ఆయన విగ్రహానికి గ్రూప్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం చేసిన త్యాగాలు, ఉద్యమం పట్ల ఆయనకున్న అంకితభావం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.
సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగుతూ జయశంకర్ చూపిన ఆదర్శాలను యువత జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ వస్తున్నా నాయకులు మనోహర్ ఇస్త్రారి, తుపాకుల రమేష్ , సత్యనారాయణ, లచ్చయ్య తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## గజ్వేల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం..

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
### : ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ

గజ్వేల్:06 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సంయుక్త ఆధ్వర్యంలో



బుధవారం సాయంత్రం జగదేవ్‌పూర్ క్రాస్‌రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం, ప్రజల ప్రాణ భద్రతను పరిరక్షించడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.తనిఖీల్లో భాగంగా వాహనదారులకు బ్రెత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి

గజ్వేల్:06 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి )
ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన ప్రజాకవి గద్దర్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్,దళిత రత్న అవార్డు గ్రహీత పొన్నల కుమార్ మాట్లాడుతూ గద్దర్ తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు.తన ఆట, పాటలతో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిన గద్దర్,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు.మాట్లాడుతూ గద్దర్ జన్మించిన మెదక్ జిల్లాకు ఆయన పేరును ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ప్రజా సంఘాల తరఫున డిమాండ్ చేశారు.గద్దర్ ఆశయాలను భావితరాలు కొనసాగించాలని, ఆయన చూపిన సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య కార్యసమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి,జన సమితి జిల్లా అధ్యక్షులు నీరుడి స్వామి,టీఆర్ పి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్,ప్రజా సంఘాల జిల్లా ఐక్య కార్యసమితి జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మన్నే కృపానంద్,మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు శివకుమార్,బాకీ స్వామి, కప్ప పోచయ్య, కన్నా యాదవ్, కప్ప యాదగిరి, ప్రజా సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



## తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

### ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర
### నివాళులర్పించిన కొరిపల్లి శ్రీనివాస్



కూకట్ పల్లి, ఆగస్టు 06,
ప్రజా కలం ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని దళిత రత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జీవితాంతం వ్యాప్తి చేస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడిగా ఆయన చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమ నాయకులు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## ప్లాస్టిక్ రహిత గజ్వేల్--ప్రజ్ఞాపూర్‌కు వ్యాపారుల సహకారం అవసరం

### :చైర్‌పర్సన్ చందన రవీందర్, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



గజ్వేల్:06 ఆగస్టు 2026
( ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్--ప్రజ్ఞాపూర్ పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ కార్యాలయంలో కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్ యజమానులతో అవగాహన సదస్సు నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన, కమిషనర్ పి. గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు.పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యాపారులందరూ ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా మానేసి, బట్ట సంచులు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని కోరారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.కమిషనర్ పి. గణేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రోన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయంపై పూర్తి నిషేధం అమలులో ఉందని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇతర వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్--2026 నిబంధనల ప్రకారం ప్రతి వ్యాపార సంస్థ తడి, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగం గుర్తిస్తే ప్రత్యేక తనిఖీ బృందాల ద్వారా భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వ్యాపార సంస్థల లైసెన్సులను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు.సదస్సులో ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల నిర్వహణపై వ్యాపారులకు మార్గదర్శకాలు వివరించగా,మున్సిపాలిటీ చేపట్టిన ప్లాస్టిక్ రహిత పట్టణ నిర్మాణ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని వ్యాపారులు హామీ ఇచ్చారు.

## నర్కుడ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్



శంషాబాద్, ఆగస్టు 06, (ప్రజా కలం)
శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభించారు.గ్రామ పంచాయతీ నిధుల నుంచి సుమారు రూ.6 లక్షల వ్యయంతో 5వ వార్డు,11వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా ఈ రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల ఆయా వార్డుల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, గ్రామంలోని అన్ని వార్డులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ ప్రతి ప్రాంతానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం: చైర్‌పర్సన్ చందన రవీందర్

గజ్వేల్:06 ఆగస్టు2026 ( ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన పోరాటం,ఆయన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడిగా ఆయనను కొనియాడుతూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు



సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగ్‌రావు, పాలకవర్గ సభ్యులు,మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.

## నల్ల పోచమ్మ మహంకాళి అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి టిపిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)
మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బాలాపూర్ 62 డివిజన్ లోని మల్లాపూర్ బాలాపూర్ ఆషాడ మాస బోనాల సందర్భంగా బాలాపూర్ 62 డివిజన్ లోని మల్లాపూర్ బాలాపూర్ లోని నల్ల పోచమ్మ మహంకాళి అమ్మవార్లను వద్ద మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి టిపిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సుఖశాంతులతోని రాష్ట్ర పండుగను జరుపుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి. టీపీసీసీ కార్యదర్శి దేప భాస్కర్ రెడ్డి, నాదర్గుల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, బంగారి అశోక్, కార్పొరేటర్లు బాలు నాయక్, ఎర్ర జైహింద్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కారగారి శ్రీధర్, వంగేటి మధుసూదన్ రెడ్డి, చింతకింది భాను ప్రసాద్, రాఘవేందర్, మాజీ డైరెక్టర్ రావుల లింగం మేకల మహేందర్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ గుండో జి వెంకటాచారి, గౌరిగే శ్రీశైలం, గుండ్ల కొమరయ్య, వరికుప్పల సురేష్ రాజ్, , జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, చింతపట్ల పవన్ కుమార్, ఎన్నో శ్రీనివాస్ రెడ్డి, చలపతి రెడ్డి, కొండ శ్రీధర్ రెడ్డి, రాజేష్ ఠాకూర్, రామచందర్ ,మాధురి శ్రీనివాస్, ఆనంద్, గిరి తదితరులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కందుకూరు మండలం సర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబటి రమేష్

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)
కందుకూరు మండలం రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం సర్పంచ్ల సంఘం బుధవారం నాడు బిజెపి బిఆర్ఎస్ సంయుక్తంగా కందుకూరు మండలం



సర్పంచుల సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబటి రమేష్ ని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొత్తూరు గ్రామ సర్పంచ్ మండల కృష్ణ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు మెదక్ జిల్లా ఇన్చార్జ్ బొక్క నరసింహారెడ్డి, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శేఖర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేంద్ర ముదిరాజ్,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, పాల్గొని అధ్యక్షులకు శన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల సర్పంచుల సమస్యలను పరిష్కారం చేసే విధంగా పోరాటం చేస్తామని అన్నారు. సర్పంచ్లకు ఏ సమస్యలు వచ్చిన అండగా నిలుస్తామని అన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు కళాకారుల ఘన నివాళి

గజ్వేల్:06 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)
విప్లవ గీత రచయిత,ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి--గజ్వేల్ కళాబృందం ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కవులు, గాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆట, పాట, మాటలతో గద్దర్‌కు తమ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు




మాట్లాడుతూ,గద్దర్ గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన గొప్ప ప్రజాకళాకారుడని, ఆయన పాటలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో "మా భూములు మాకే", "నీళ్లు--నిధులు--నియామకాలు" వంటి అంశాలపై తన గేయాలతో ప్రజలను చైతన్యపరిచిన మహోన్నత కళాకారుడిగా గద్దర్‌ను స్మరించారు.ఆయన ఆశయాలను,పాటలను భావితరాలకు చేరవేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి గజ్వేల్ టీమ్ లీడర్ పిల్లిట్ల శ్యామ్‌సుందర్,సనువాల కనకయ్య,ప్రధాన కార్యదర్శి సిద్దులు,కవి--గాయకులు పిన్నింటి రత్నం,గెంటే హరిప్రసాద్,శ్రీనివాస్,బండారు నరసింహులు,చెదిరి పద్మ,సల్ల మమత,దిలాల్‌పూర్ నాగరాజు తదితర కవులు,గాయకులు,కళాకారులు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జయమ్మ మృతికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి

### మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ సంతాపం

గజ్వేల్:06 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)
గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాథని అశోక్‌రావు తల్లి జయమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బెండే



మధు గురువారం అశోక్‌రావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా జయమ్మ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం నాథని అశోక్‌రావు,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.జయమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి,రమేష్ గౌడ్,శివకుమార్,మధుసూదన్ రెడ్డి,వెంగల స్వామి,చిట్యాల ఎల్లం, బ్యాగారి ప్రభాకర్,నిజామొద్దీన్, గంగళ మల్లేశం,రాజేశ్వర్ రెడ్డి,గౌస్,అనిల్, మధు,బాలనర్సు,లక్ష్మీనర్సు, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## హై కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన కందుకూరు మండల ముదిరాజ్ మహాసభ జనరల్ సెక్రెటరీ కొర్వి సురేందర్

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం ) హై కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునికి కొర్వి సురేందర్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన డిఎల్ పాండు ముదిరాజ్ ను కందుకూరు మండల ముదిరాజ్ మహాసభ జనరల్ సెక్రెటరీ కొర్వి సురేందర్ ముదిరాజ్, గురువారం హైకోర్టు ఆయన చాంబర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు,





# సమస్యలు లేని కాలనీలుగా తీర్చేందుకు కృషి చేస్తా

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)

సమస్యలు లేని కాలనీలుగా తీర్చేందుకు కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో స్ట్రీట్ లైట్స్ కాలనీల్లో గుంతల పూడ్చివేత కార్యక్రమాలను లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ వీధి దీపాలు ఏర్పాటు రోడ్ల మరమ్మతులు స్వచ్ఛందంగా చేయటం అభినందనీయమన్నారు. సేవకుడే నాయకుడు అనే సిద్ధాంతాన్ని అందరూ ఆచరించాలని కిచ్చెన్న కోరారు. ఈ సందర్భంగా సప్తగిరి, వైకుంఠపురం కాలనీవాసులు పలు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# టిపిసిసి విచార్ విభాగ్ రాష్ట్ర స్థాయి పదాధికారుల సమావేశంలో పాల్గొన్న ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)

హైదరాబాద్‌లోని గాంధీ భవన్లో నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ రాష్ట్ర స్థాయి పదాధికారుల సమావేశంలో ఏఐసీసీ-విచార్



విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ విచార్ విభాగ్ చైర్మన్ శ్రీ శ్యామ్ మోహన్ అనంతుల టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ ఏఐసీసీ విచార్ విభాగ్ చైర్మన్ కెప్టెన్ ప్రవీణ్ దావర్, ఏఐసీసీ విచార్ విభాగ్ వైస్ చైర్‌పర్సన్ ఎ.ఎల్. పుష్ప లక్ష్మణ స్వామి పాల్గొని సంస్థ బలోపేతం, భావజాల విస్తరణ, ప్రజలతో మరింత సమన్వయం, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పార్టీ అధిష్ఠానం సూచించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

### - తెలంగాణ ఆకాంక్షను ప్రజా ఉద్యమంగా మలిచిన మహనీయుడు.
### - కలెక్టర్ గరిమ అగ్రవాల్.

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 6 ( ప్రజా కలం ప్రతినిధి) : తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు, ప్రొఫెసర్ జయశంకర్



జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన జయశంకర్, ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ తెలంగాణ ఆకాంక్షను ప్రజా చైతన్యంగా మలిచారని కొనియాడారు, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికే కాకుండా భావితరాలకు సైతం మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు, సమాజం పట్ల అంకితభావంతో సేవలందించిన జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళతో దురుసు ప్రవర్తన?

### సీనియర్ పాత్రికేయుడిపై పోలీసులకు ఫిర్యాదు




వేములవాడ, ఆగస్టు 06 ( ప్రజా కలం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాయినగం "లో ఓ మహిళతో దురుసుగా ప్రవర్తించాడనే ఆరోపణలతో ప్రముఖ దినపత్రికకు చెందిన ఓ సీనియర్ పాత్రికేయుడిపై పోలీసులు ఫిర్యాదు స్వీకరించారు, బాధిత మహిళ, ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టినట్లు సమాచారం.. ఈ సందర్భంగా బాధితులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు, బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం తమ ఇంటి ప్రహరీ గోడకు ఆనుకుని నివసిస్తున్న సదరు పాత్రికేయుడు ఆయన భార్య గత ఏడాది కాలంగా తరచూ తమ ఇంటి వద్ద చెత్తాచెదారం వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు, ఈ విషయాన్ని పలుమార్లు చెప్పినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని పేర్కొన్నారు, ఇటీవల మరోసారి చెత్త వేయడాన్ని ప్రశ్నించగా సదరు పాత్రికేయుడు, మహిళ పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తూ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఆమె వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగేలా నిరాధార ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు, అంతేకాకుండా ఆమె భర్తను సైతం బెదిరించారని ఆరోపించారు, మహిళ అని కూడా చూడకుండా అవమానకరంగా వ్యవహరించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యామని, తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించినట్లు బాధితులు తెలిపారు,

ఈ ఫిర్యాదుపై పోలీసులు ప్రాథమిక విచారణ ప్రారంభించినట్లు తెలిసింది, ఇదిలా ఉండగా, సదరు సీనియర్ పాత్రికేయుడు కేసు నమోదుకు ముందే మరి కొంతమంది పాత్రికేయుల ద్వారా బాధిత కుటుంబంతో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం, ఈ ఘటన స్థానికంగా పట్టణంలో చర్చనీయాంశంగా మారింది, ఏది ఏమైనాప్పటికీ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే మీడియాలో పనిచేస్తూ ఇలా వ్యవహరించడం పట్ల మేధావులు, అభ్యుదయవాదులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు, అయితేఈ కేసులో వచ్చిన ఆరోపణలపై తుది నిజానిజాలు పోలీసుల విచారణ అనంతరం మాత్రమే వెల్లడయ్యే అవకాశం ఉందని, చట్టం తన పని తాను నిష్పక్షపాతంగా నిర్వహించి, వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు చేరువయ్యే పోలీసింగ్ అందించాలి

### - దొంగతనం కేసుల ఛేదన, కన్విక్షన్ రేటు పెంచాలి.
### - సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలి.
### - జిల్లా పోలీసుల పనితీరును అభినందించిన రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్.



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 06 ( ప్రజా కలం ప్రతినిధి) :** ప్రజలకు చేరువయ్యేలా పారదర్శక, జవాబుదారీతనం కలిగిన సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించడంతో పాటు కన్విక్షన్ రేటు పెంపునకు ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని



సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన డీఐజీకి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వాగతం పలికారు, అనంతరం గౌరవ వందనం స్వీకరించిన ఆయన కార్యాలయ పరిసరాలు, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) విభాగాలను పరిశీలించి రికార్డుల నిర్వహణ, డిజిటల్ డేటా వినియోగాన్ని సమీక్షించారు. అనంతరంజిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సైబర్ నేరాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, పెండింగ్ కేసుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా భౌగోళిక స్వరూపం, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు ప్రమాదాల నివారణ, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు, ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందనతో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల నియంత్రణలో మరింత సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు, జిల్లాలో నమోదవుతున్న దొంగతనం కేసులను శాస్త్రీయ దర్యాప్తుతో త్వరగా ఛేదించాలని, నిందితులకు శిక్షలు పడేలా పటిష్ఠమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. జిల్లాలో కన్విక్షన్ రేటు మెరుగ్గా ఉండడం అభినందనీయమని పేర్కొంటూ, ఇందుకు కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించారు, కోర్టు మానిటరింగ్ బృందం ప్రతి కేసును నిరంతరం పర్యవేక్షిస్తూ సాక్షులు విచారణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిన డీఐజీ.. "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో కనీసం ఐదు నుంచి ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు, వాహనాల తనిఖీల సమయంలో పెండింగ్ ట్రాఫిక్ చలానాల చెల్లింపుపై అవగాహన కల్పించాలని తెలిపారు, అలాగే రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రతి కేసును సీసీటీఎన్ఎస్‌లో నిర్దేశిత గడువులో నమోదు చేయాలని ఆదేశించారు, జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా వ్యసన బాధితులను సన్మార్గంలో నడిపించే ప్రయత్నాలు చేయాలని సూచించారు, ప్రభుత్వం కల్పిస్తున్న కేసుల ఉపసంహరణ అవకాశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

**వాటర్ ప్లాంట్ ప్రారంభం...**

ఈ సమీక్ష సమావేశం అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పోలీసు అధికారులు, సిబ్బంది వినియోగార్థం నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదు

### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్

మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)

బీజేవైఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఫీజు బకాయి బిజెపి లడాయి" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, ఆర్, ఆర్ రెడ్డి నగర్ లోని టి కె ఆర్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద సంతకాల




సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ అన్న గారి పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఫీజు రియంబర్స్మెంట్ కన్వీనర్ ప్రమోద్ ఆధ్వర్యంలో బీజేవైఎం కన్వీనర్ ప్రమోద్, పవన్, విజయ్, మనీష్, రవితేజ, జీడి పవన్, బన్నీ, సాయి, సాత్విక్, పలువురు బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ ప్రవీణ్ , మీర్పేట్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, ప్రవీణ్, నవీన్, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మనీష్ అఘోత్రి తదితరులు పాల్గొన్నారు.

# వానలు కురియాలి- పంటలు పండాలి

### - రోగాలు మాయం కావాలి- జనం బాగుండాలి
### - బాలాపూర్ లో పోచమ్మతల్లిని వేడుకున్న
### - మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 06, (ప్రజా కలం)

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే పోచమ్మతల్లి, మహంకాళి అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. బాలాపూర్, మల్లాపూర్ గ్రామంలో జరిగిన



బోనాల ఉత్సవాల్లో కె ఎల్ ఆర్ సహా దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారు మాట్లాడుతూ ఈ వానకాలంలో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. రోగాల వ్యాప్తి లేకుండా ప్రజలంతా చల్లగా ఉండేలా మహంకాళి అమ్మవారి దీవెనలు ఉండాలని లక్ష్మారెడ్డి కోరుకున్నారు. నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ల పర్యటన అనంతరం బాలాపూర్ డివిజన్ లో పర్యటించారు.

# రిపోర్టర్ చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### వేడుకల్లో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు
### వృత్తి నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్ష

మహేశ్వరం, ఆగస్టు 06 (ప్రజా కలం)

సీనియర్ రిపోర్టర్ దానప్పగారి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు, రిపోర్టర్లు పాల్గొని చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సహచర పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించారు. పాత్రికేయ వృత్తిలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ వృత్తి విలువలను కాపాడాలని సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు. ప్రజలకు వాస్తవాలను నిష్పాక్షికంగా చేరవేయడంలో పాత్రికేయుల బాధ్యత కీలకమని పేర్కొన్న వారు.. సమాజ ప్రయోజనాలే లక్ష్యంగా జర్నలిజంలో కొనసాగాలని సూచించారు. ఈ సందర్భంగా సహచర పాత్రికేయులు చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడక నర్సింహా, బంటు వెంకట్, మిద్దింటి ప్రభాకర్, విజేందర్, నగేష్, దానప్పగారి కిరణ్, వత్తుల భాస్కర్, అయిల్ల నర్సింహా గౌడ్, రాజేశ్వరి, కృష్ణచారి, నర్సింహా, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్‌కు టౌన్ పోలీసుల నివాళి

### - తెలంగాణ సాధనలో ఆయన సేవలు చిరస్మరణీయం. - సీఐ వీర ప్రసాద్.

వేములవాడ, ఆగస్టు 06 ( ప్రజా కలం ప్రతినిధి) : తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్, ఎస్ఐలు శ్రీనివాస్, రామ్‌మోహన్‌తో పాటు పోలీసు సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం సీఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వీయ అస్తిత్వం కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు, జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై దశలవారీ పోరాటం

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి.

దుబ్బాక ప్రజాకలం ఆగస్టు 06.

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం ఈనెల 7వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి తెలిపారు. రాయపోల్



మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థికపరమైన బెనిఫిట్స్ పిఆర్సి మరియు డిఏల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదని తెలుపుతూ విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉందన్నారు. వెంటనే జీవో నెంబర్ 25 నుంచి సవరించి సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలన్నారు. సమస్యలు పరిష్కారమా అయ్యేంతవరకు జిల్లాలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి.శివలింగం మండల అధ్యక్షులు పి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా నాయకులు పి.రాజనర్సింహులు ఉపాధ్యాయులు విజయ, శివకుమార్, విల్సన్, రాజు, నవీన్, పాల్గొన్నారు.

# జయశంకర్ మార్గమే తెలంగాణ..

## జయశంకర్ ఆశయాలే తెలంగాణకు శాశ్వత స్ఫూర్తి

పటాన్‌చెరు, ఆగస్టు 6 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ ఎల్‌ఐజీ



బస్సు నిలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,తెలంగాణ సాధనలో ఆయన త్యాగం, సిద్ధాంతాలు చిరస్మరణీయమని, భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, తొంట అంజయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేష్ యాదవ్,ఎల్‌ఐజీ సొసైటీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్,రాజా లింగం, సామ్యూల్ జాన్,నాయకులు అజీముద్దీన్,ఐలేష్ యాదవ్, అబ్బు,జకీర్,అరుణ జ్యోతి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సరిత, రాణి యాదవ్,కళ్యాణి పాల్గొని ఘన నివాళులర్పించారు.

# టిడబ్ల్యూజేఎఫ్‌లో జర్నలిస్ట్ రాముకు గుర్తింపు

## టిడబ్ల్యూజేఎఫ్ సహాయ కార్యదర్శిగా రాము..

పటాన్‌చెరు, ఆగస్టు 6 (ప్రజా కలం)ప్రతినిధి

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పటాన్‌చెరు




నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటైంది. కమిటీలో నేటి దినపత్రిక పటాన్‌చెరు విలేకరి బక్కోల్ల రాముకు సహాయ కార్యదర్శి బాధ్యతలు అప్పగించడంతో స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు ఐబీ అతిథి గృహంలో అధ్యక్షుడు బాదిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బక్కోల్ల రాము మాట్లాడుతూ,తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్, రాష్ట్ర నాయకులు మేకల కృష్ణయ్య, ప్రభు, జాతీయ కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యంతో పాటు సహాయ కార్యదర్శులుగా ఎన్నికైన గిరి, ప్రసాద్, కృష్ణాగౌడ్, సహచర జర్నలిస్టులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సంఘ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేస్తూ అందరి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని బక్కోల్ల రాము పేర్కొన్నారు.

# జయశంకర్ ఆశయాలే తెలంగాణ బలం

## -జయశంకర్ ఆశయాలతోనే తెలంగాణ ప్రగతి: మహిపాల్ రెడ్డి..



పటాన్‌చెరు,ఆగస్టు 6 (ప్రజా కలం )ప్రతినిధి

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరులో ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసి ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసిన మహనీయుడు జయశంకర్ అని పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,తొలి,మలి విడత తెలంగాణ ఉద్యమాల్లో జయశంకర్ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా జయశంకర్ చేసిన కృషి,త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో జయశంకర్ అగ్రగణ్యుడని చెప్పారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ పటాన్‌చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్,నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి,అశోక్,వెంకటేష్,షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉత్తమ విద్యార్థులుగా నిలవాలి

**- ఉత్తమ ఫలితాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలి**

**- తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో నూతన స్కూల్ బస్సును ప్రారంభించిన**

**- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి**

**- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు**



మహేశ్వరం, ఆగస్టు 06,(ప్రజా కలం)

కష్టపడి చదివి ఉత్తమ విద్యార్థులుగా నిలవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. చిరంజీవి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.25 లక్షల విలువైన స్కూల్ బస్సును విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చిరంజీవి గౌడ్ ఫౌండేషన్ రూ.25 లక్షల విలువైన నూతన స్కూల్ బస్సును అందించడం మంచి పరిణామం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. ఈ బస్సు ద్వారా విద్యార్థులకు సురక్షిత ప్రయాణం అందుతుందని చెప్పారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాస్కర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాశం వనిత వెంకటేష్ గౌడ్, వందేమాతరం ఫౌండేషన్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ జాపాల సుధాకర్ ఏకలవ్య ఫౌండేషన్ మహేందర్, కలం వీరస్వామి గౌడ్, ఎంఈఓ డాక్టర్ కస్నా నాయక్, ట్రస్మా అధ్యక్షులు సింహారెడ్డి రమేష్ వెంకటేష్, కృష్ణ ముదిరాజ్, చిత్తరంజన్ దాస్ దాతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ఏజెన్సీల రద్దుకై చలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇల్లు ముట్టడి.

**-ఏజెన్సీలు ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్న పట్టించుకోని అధికారులు**

**-ఏజెన్సీలకు తొత్తుగా వ్యవహరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి**

**-మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి డిమాండ్.**

సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 06( ప్రజా కలం):

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలను రద్దు చేయాలని అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఏజెన్సీల రద్దుకై చలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇల్లు ముట్టడిస్తామని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి అన్నారు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పిటల్ దగ్గర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి మాట్లాడుతూలి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో 4, ఏజెన్సీల కింద 197 కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు నియమకాలు తీసుకోవడం జరిగింది కానీ ఇక్కడ అన్ని అక్రమాలే జరుగుతున్న ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు 197 మంది అర్హత లేకుండా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది వాళ్ళ అందరి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయాలని మంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇల్లు ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న 4 ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వం ద్వారానే నోటిఫికేషన్స్ చెయ్యాలని అన్నారు ఏజెన్సీలకు అందులో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు కాంట్రాక్ట్



ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరు మీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అందులో పని చేస్తున్న అధికారులు ఎవరికి చెప్పకుండా ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో నాయకులు, కే,యాదగిరి శోభ, నాగరాజు, రమాదేవి శారద, మరియమ్మ రాజేష్ నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమ వివాహం..విషాద ముగింపు.!..

## -16 ఏళ్ల లీజా విషాదం..

## మానవత్వం చాటిన ఎంఢీఆర్ ఫౌండేషన్..

పటాన్‌చేరు, ఆగస్టు 6 (ప్రజా కలం) ప్రతినిధి



ఒడిశా రాష్ట్రానికి చెందిన 16 ఏళ్ల లీజా ప్రేమ వివాహం చేసుకుని పటాన్‌చేరు మండలం ఇస్నాపూర్‌లో నివసిస్తోంది. భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్థలు,జీవితంపై సరైన అవగాహన లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతురాలి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వల్ల మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే పరిస్థితి లేకపోవడంతో ఎంఢీఆర్ ఫౌండేషన్ ముందుకు వచ్చి లీజాకు అంత్యక్రియలు నిర్వహించింది. ఈ సేవలను స్థానికులు అభినందించారు. చిన్న వయసులో భావోద్వేగంతో తీసుకునే నిర్ణయాలు జీవితాలను విషాదంలోకి నెట్టేస్తాయని,ప్రతి కుటుంబం యువతకు సరైన అవగాహన కల్పించాలని,సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని పలువురు అభిప్రాయపడ్డారు.

# చిట్కుల్ బోనాల్లో ప్రత్యేక పూజలు..

## చిట్కుల్ బోనాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు..

పటాన్‌చేరు, ఆగస్టు 6 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గ్రామ దేవతల బోనాల ఉత్సవాలు చిట్కుల్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జాతరలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు చాటిచెప్పే



గొప్ప వేడుకలని ఆయన పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయాలను దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మేరాజ్ ఖాన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్కుల్ బోనాల్లో నేతల రద్దీ..

## -చిట్కుల్ బోనాల్లో ఆదర్శ్ రెడ్డి.

పటాన్‌చెరు, ఆగస్టు 6 (ప్రజా కలం) ప్రతినిధి

ఆషాఢ బోనాల ఉత్సవాలు పటాన్‌చెరు నియోజకవర్గంలో భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి. చిట్కుల్,జిన్నారం ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యుడు ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్కుల్ గ్రామంలో జరిగిన ఉత్సవాల్లో



తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆదర్శ్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండారపు సంపత్ కుమార్‌ను నాయకులు అభినందించారు. అనంతరం జిన్నారం మున్సిపాలిటీలో జరిగిన బోనాల ఉత్సవాలు, తొట్టెల కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భర్త అదృశ్యం

## మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో భార్య ఫిర్యాదు

మహేశ్వరం, ఆగస్టు 06, (ప్రజా కలం)

భర్త కనిపించడం లేదంటూ ఓ మహిళ మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. మైత్రి కుటీర్‌కు చెందిన శ్రీమతి జాస్మిన్ అహ్మద్ (32) తన భర్త సయ్యద్



అలీ రిజ్వాన్ (40) గత నెల 10వ తేదీ నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. మే 5న అనారోగ్యంతో ఉన్న తన తండ్రిని పరామర్శించేందుకు కోల్‌కతాకు వెళ్లిన సమయంలో భర్త మైత్రి కుటీర్‌లోని అద్దె ఇంటిని ఖాళీ చేసి మహేశ్వరం సమీపంలోని మరో అద్దె ఇంటికి మారినట్లు తెలిసిందని పేర్కొన్నారు. అయితే కొత్త ఇంటి పూర్తి చిరునామాను తనకు తెలియజేయలేదని తెలిపారు. జూలై 9న హైదరాబాద్‌కు వస్తున్న విషయమై భర్తతో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడినట్లు, ఆ తర్వాత జూలై 10 నుంచి ఆయన మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదని, ప్రస్తుతం ముగ్గురు పిల్లలతో కలిసి నగరంలోని ఓ హోటల్‌లో ఉంటున్నట్లు తెలిపారు. భర్తను గుర్తించి అప్పగించాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వ్యక్తి ఎత్తు 5 అడుగుల 7 అంగుళాలు, తెలుపు వర్ణం కలిగి ఉండగా హిందీ, ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.